జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ గురువారం 19 నవంబర్ 2026 సంపుటి: 19 సంచిక: 252 పేజీలు: 12 వెల: రూ.3 RNI No : TELTEL/2008/24799

మౌనం రాజ్యాంగ మార్గదర్శకం

మనసుల్లో సమానత్వం ఉండాలి

కోర్టులు బలవంతంగా రుద్దలేవు

జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, నవంబర్ 18(ప్రజాజ్యోతి): హక్కులు ఉల్లంఘనకు గురైనప్పుడు న్యాయస్థానం దానికి పరిష్కారం చూపగలదని, కానీ ప్రజలు ఒకరినొకరు

మిగతా 2లో..

భవన నిర్మాణ నిబంధనల్లో మార్పులు

నిర్మాణ అనుమతుల ప్రక్రియ సులభతరం

హైదరాబాద్, నవంబర్ 18(ప్రజాజ్యోతి): తెలంగాణలో భవన నిర్మాణ నిబంధనలను సమూలంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ముఖ్యంగా చిన్న స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునే వారికి అనుమతుల ప్రక్రియను సులభతరం చేయడంతోపాటు బిల్డర్లకు కూడా ఊరట కలిగించేలా కొత్త నియమావళిని రూపొందిస్తోంది. ఇందుకోసం మున్సిపల్ శాఖ అధికారులు సంస్కరణల

మిగతా 2లో..

పరాభవ నామ సంవత్సరం , కార్తీక మాసము , తిథి: నవమి - 07:07:39 వరకు నక్షత్రంపూర్వాభద్ర - నిండా రాత్రి వరకు కరణంకౌలవ - 07:07:39 వరకు, తైతిల - 19:19:09 వరకు పక్షంశుక్ల యోగంవ్యాఘాత - 07:42:14 వరకు, హర్షణ - 30:39:47 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



జీవితానికి ధీమా

నేటినుండే 5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా

తెలంగాణలోని కోటి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా అందించాలనే లక్ష్యంతో 'ఇందిరమ్మ బీమా' పథకాన్ని అమల్లోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న బీమా పథకాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 19న సిద్ధిపేటలో నిర్వహించనున్న బహిరంగ సభలో ఇందిరమ్మ బీమా దరఖాస్తును ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఇదే వేదికగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టనున్నారు.

బీమాతో కోటికిపైగా కుటుంబాలకు ఆర్థిక భరోసా..

సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

జీవిత బీమా అమలుపై మార్గదర్శకాలు జారీ

బీమా పథకాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు..

గ్రామస్థాయిలోనే జీవిత బీమా దరఖాస్తులు

సిద్ధిపేట బహిరంగసభలో ప్రారంభానికి సన్నద్ధం

హైదరాబాద్, నవంబర్ 18(ప్రజాజ్యోతి): తెలంగాణలోని కోటికిపైగా కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన సార్వత్రిక జీవిత బీమా పథకం 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' నేటినుండి ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధిపేట బహిరంగ సభలో ఈ పథకం దరఖాస్తులను అధికారికంగా విడుదల చేయనున్నారు. ఈ పథకం అమలుపై మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, హైదరాబాద్, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్లకు ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది.కుటుంబంలో ఒకరికి బీమా: ఈ పథకం కింద ప్రతి కుటుంబంలో సంపాదించే ఒక వ్యక్తి పేరిట బీమా నమోదు చేస్తారు. ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తున్నా, ఎవరిని నమోదు చేయించాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకోవాలి. బీమా పొందిన వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందుతుంది.కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసున్న (1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించినవారు) సంపాదించే వ్యక్తిని నమోదు చేయాలి. జనన ధ్రువీకరణకు ఆధార్ కార్డులోని తేదీని

మిగతా 2లో..

ఇందిరమ్మ చీరల పంపిణీ వాయిదా

హైదరాబాద్, నవంబర్ 18(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నేడు సిద్ధిపేటలో ఈ కార్యక్రమం ప్రారంభించాల్సి ఉంది. కానీ వాయిదా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు.



అర్హులైన ప్రతి కుటుంబ సభ్యుడికీ బీమా

ప్రతీ సభ్యుడిని పథకంలో నమోదు చేయాలి

కలెక్టర్లను ఆదేశించిన సీఎస్ సంజయ్ జాజు

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంపై సమీక్ష

హైదరాబాద్, నవంబర్ 18(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబాన్ని నమోదు చేయాలని, కుటుంబంలోని సభ్యులందరికీ బీమా ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)

మిగతా 2లో..

గతంలో ఇచ్చిన హామీలు ఏమైయ్యాయి సీఎం గారు!

ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

సిద్ధిపేటలో భారీగా వెలిసిన నిరసన ఫ్లెక్సీలు

హైదరాబాద్, నవంబర్ 18(ప్రజాజ్యోతి): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సిద్ధిపేట పర్యటన స్థానికంగా చర్చకు దారితీసింది. రేవంత్ రెడ్డి



సిద్ధిపేట పర్యటన సందర్భంగా నిలిచిపోయిన వెటర్నరీ కళాశాల, ఆసుపత్రి, శిల్పారామం తదితర అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించాలని కోరుతూ

మిగతా 2లో..



చైనాలో ట్రంప్‌కు ఘన స్వాగతం

స్వాగతం పలికిన జిన్‌పింగ్.. పుతిన్‌తో కలిసి త్రైపాక్షిక భేటీ

న్యూఢిల్లీ, నవంబర్ 18(ప్రజాజ్యోతి): అపెక్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బుధవారం చైనా చేరుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఘన స్వాగతం పలికారు. షెన్‌జెన్ విమానాశ్రయానికి స్వయంగా విచ్చేసిన జిన్‌పింగ్, ఎయిర్ ఫోర్స్ వన్ విమానం దిగిన ట్రంప్‌కు రెడ్ కార్పెట్‌పై ఆత్మీయ స్వాగతం అందజేశారు. ఈ సందర్భంగా ఇరు దేశాల జాతీయ జెండాలు చేతబూనిన ప్రజలు రంగురంగుల పామ్-పామ్‌లతో ఉత్సాహంగా నినాదాలు చేశారు. జిన్‌పింగ్ పక్కన నిలబడి సెల్యూట్ చేసిన ట్రంప్, అనంతరం ఆయనతో కరచాలనం చేశారు. అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇరు దేశాధినేతలు కలుసుకోవడం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, వాణిజ్య ఒప్పందాలపై వీరిద్దరూ కీలక చర్చలు జరపనున్నారు. అపెక్ సదస్సు సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు

మిగతా 12లో..

అదృష్టం కొద్దీ సీఎం అయ్యావు

ఖబడ్దార్ బిడ్డా యుద్ధం స్టార్ట్ అయితది..

ఇంకో రెండేళ్లు రాష్ట్రానికి సీఎంగా ఉంటావు..

మునుగోడుకు 500 కోట్లు కూడా కేటాయించలేదు

చెరువులు, కుంటల అభివృద్ధికి నిధులడిగాను

నియోజకవర్గానికి నిధుల కేటాయింపులో వివక్ష

నిధులు ఇవ్వకపోతే మరో కురుక్షేత్రం తప్పదు

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, నవంబర్ 18(ప్రజాజ్యోతి): కాంగ్రెస్‌లో మరోసారి అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. మునుగోడు నియోజకవర్గానికి నిధుల కేటాయింపులో వివక్ష చూపుతున్నారంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

మిగతా 2లో..

మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది లతీఫ్ భట్ హతం

మసీదులో దాక్కున్నా మట్టుబెట్టిన భద్రతాబలగాలు

జవాన్లపై కాల్పుల ఘటన తర్వాత భారీ కూంబింగ్

న్యూఢిల్లీ, నవంబర్ 18(ప్రజాజ్యోతి): జమ్ముకశ్మీర్‌లోని కుల్గామ్ జిల్లాలోని సీఆర్పీఎఫ్ క్యాంపు మీద కాల్పులు జరిపి ఉగ్రదాడికి పాల్పడిన మోస్ట్ వాంటెడ్ లష్కరే తోయిబా కమాండర్ లతీఫ్ భట్ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. మసీదు(దర్గా)లో దాక్కున్న ఉగ్రవాదికి లొంగిపోవాలని వీడియో కాల్ చేసినా వినకపోవడంతో భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో

మిగతా 12లో..

కృష్ణా జలాల్లో తెలంగాణకు కాంగ్రెస్ ద్రోహం

పాలమూరు, నల్గొండ జిల్లాలకు తీరని ద్రోహం

నాగార్జున సాగర్ నుంచి ఏపీ అక్రమ నీటి తరలింపు

నీటి తరలింపును అడ్డుకోకపోతే బీఆర్ఎస్ పోరాటమే

నాడు కేసీఆర్ చెప్పిన మాటలు అక్షర సత్యాలు

కేంద్రం సహకారంతో ఏపీ ప్రభుత్వం జలదోపిడీ

సమైక్య పాలనలో కన్నా రేవంత్ ద్రోహం అతి పెద్దది

రేవంత్ రెడ్డి వల్లే తెలంగాణకు ఎక్కువ నష్టం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్



హైదరాబాద్, నవంబర్ 18(ప్రజాజ్యోతి): ఉమ్మడి పాలమూరు జిల్లాలో కరవు పరిస్థితులకు, కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కాంగ్రెస్ పార్టీయే ప్రధాన కారణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో బుధవారం నాడు నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి చెబితే భారతమంతా, రాస్తే రామాయణమంతా అని కేసీఆర్ చెప్పిన మాటలు అక్షర సత్యాలని పేర్కొన్నారు. 1930లో చీఫ్ ఇంజనీర్ నవాబ్ అలీ నవాజ్ జంగ్ 161 టీఎంసీలతో ఏలేశ్వరం వద్ద ప్రాజెక్టును ప్రతిపాదిస్తే, ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రా ప్రాంతానికి చెందిన నేతలు కుట్రతో దానిని నందికొండకు తరలించి మొదటి ద్రోహం చేశారని కేటీఆర్ ఆరోపించారు. దీనివల్ల ఆంధ్రా ప్రాంతంలో 72 శాతం ఆయకట్టు స్థిరీకరణ జరిగితే, తెలంగాణకు కేవలం

మిగతా 2లో..

యువతను కాపాడుకోవడమే లక్ష్యం

మత్తు పదార్థాలపై ప్రత్యేక చర్యలు

మత్తు పదార్థాల రహితంగా మార్చాలి

ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

మంత్రులు, అధికారులకు ఆదేశాలు..



న్యూఢిల్లీ, నవంబర్ 18(ప్రజాజ్యోతి): దేశ యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక కార్యాచరణకు సిద్ధమవుతోంది. అభివృద్ధి చెందిన భారతదేశం నిర్మాణంలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని భావిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. దేశాన్ని మత్తు పదార్థాల రహితంగా మార్చేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రులు, ఉన్నతాధికారులకు సూచించారు. నక్సలిజం, వామపక్ష తీవ్రవాదాన్ని అరికట్టడంలో ప్రభుత్వం సాధించిన విజయాన్ని ఇదే తరహాలో మత్తు పదార్థాలపై పోరాటానికి ఉపయోగించాలని పిలుపునిచ్చారు. బుధవారం ఢిల్లీలోని భారత్ మండపంలో కేంద్ర మంత్రిమండలి సమావేశం జరిగింది. ఉదయం 10 గంటలకు

మిగతా 2లో..

ఇరాన్ ఖేష్మ్ దీవిపై అమెరికా దాడులు..

హార్ముజ్ లో భారతీయ నౌకపై దాడి

పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

న్యూఢిల్లీ, నవంబర్ 18(ప్రజాజ్యోతి): కొద్ది రోజుల పాటు ప్రశాంతంగా ఉన్న పశ్చిమాసియాలో మళ్లీ అమెరికా, ఇరాన్‌ల మధ్య దాడులు మొదలయ్యాయి. తాజాగా, హర్ముజ్ జలసంధిలోని ఇరాన్‌కు చెందిన ఖేష్మ్ ద్వీపంపై అమెరికా పలు దాడులకు పాల్పడిందని ఒక స్థానిక ఇరాన్ అధికారి మంగళవారం తెలిపారు. బహ్రెయిన్‌లోని అమెరికా స్థావరాలను ఇరాన్ లక్ష్యంగా చేసుకున్న కొద్దిసేపటికే ఈ దాడులు జరిగాయి. గత నాలుగు రోజుల్లో బహ్రెయిన్‌పై ఇరాన్ దాడి చేయడం ఇది మూడోసారి. అమెరికా దాడి వల్ల ఎలాంటి నష్టం జరగలేదని ఆ ఇరాన్ అధికారి పేర్కొన్నారు. "ఖేష్మ్ ద్వీపంలోని ప్రాంతాలపై

మిగతా 12లో..

మేక్ ఇన్ ఇండియా విఫలమైంది

లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, నవంబర్ 18(ప్రజాజ్యోతి): భారత్ ఆర్థిక వ్యవస్థ పెను ప్రమాదంలో ఉందని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. దేశంలో భారీగా నిరుద్యోగం పెరిగిపోతుందని, విద్యా వ్యవస్థను నాశనమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర పథకాలైన మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియాలు దారుణంగా విఫలమయ్యాయని విమర్శించారు. దేశంలో ప్రైవేటు పెట్టుబడులు రావడం లేదన్న రాహుల్, కేవలం అదానీ, అంబానీ లాంటి బడా వ్యాపారవేత్తలు మాత్రమే ఎందుకు ఎదుగుతున్నారని

మిగతా 12లో..



సంపాదకీయం

పర్యావరణంపై కాలుష్య ప్రభావం

నేటి యుగంలో పూర్తిగా కాలుష్యం కోరల్లో చిక్కుకుంది. పర్యావరణం దెబ్బతినడానికి కాలుష్యమే కారణం. పారిశ్రామీకరణ కూడా కాలుష్యానికి కారణం కావడం తగదు. ప్రపంచంతో పాటు భారత దేశం కూడా ప్రగతి పథంలో ముందుకు దూసుకుపోతున్నది. దేశంలో జనాభా విపరీతంగా పెరిగింది. కాలుష్యం కూడా అదే నిష్పత్తిలో పెరుగుతున్నది. కాలుష్యాన్ని అరికట్టకపోతే సంభవించే పరిణామాలు ఊహాతీతం. పూర్వకాలంలో ఇప్పుడున్న జనాభా లేదు. జన సాంద్రత తక్కువగా ఉండేది. శాస్త్ర విజ్ఞానం పెరిగింది. వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. మరణాల సంఖ్య తగ్గింది. జనాభా విపరీతంగా పెరిగింది. పెరిగిన జనాభాకు సరిపడా ఆహారోత్పత్తి జరగాలంటే వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు రావాలని శాస్త్రవేత్తలు, ప్రభుత్వాలు ఆలోచించాయి. అందుకు తగ్గట్టుగానే అధిక దిగుబడుల కోసం ఎరువులు, రసాయనాలు విరివిగా వాడుతున్నాం. వ్యవసాయం, పాడి పరిశ్రమలతో పాటుగా ప్రజలకు ఉపాధి కల్పన కోసం అత్యంత వేగవంతంగా పారిశ్రామీకరణ జరిగింది. పారిశ్రామీకరణ వలన ఉపాధి అవకాశాలు పెరిగాయి. ఇదే సందర్భంలో పరిశ్రమల వలన కాలుష్యం పెరిగింది. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు గాలికి వదిలేయడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎంతో మంది ప్రజలు మృత్యువాత పడుతున్నారు. పర్యావరణ విధ్వంసం వలన అనేక జీవరాశులు అంతర్ధానమై పోతున్నాయి. జీవవైవిధ్యం నశించి, అంతిమంగా మానవాళి మనుగడ ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం పొంచి ఉంది. ప్రకృతి విపత్తులన్నీ చాలా వరకు మానవ తప్పిదాల కారణంగానే సంభవిస్తున్నాయి. వరదలు, భూకంపాలు, తుఫానులు, సునామీలు సహజ విపత్తులు. అతివృష్టి వలన వరదలు సంభవించడం, ప్రజా జీవితాన్ని స్తంభింపచేయడం, అనావృష్టి వలన పంటలన్నీ ఎండిపోయి, ఆహారోత్పత్తి దెబ్బతినడం తాగడానికే నీరు లేక కటకట లాడడం మనం చూస్తున్నాం. వీటన్నింటినీ విపత్తులుగా పేర్కొనవచ్చు. తూతూ మంత్రంగా తాత్కాలిక కార్యక్రమాలను చేపట్టడం వలన ఫలితం శూన్యమని గ్రహించాలి. మనం నివసిస్తున్న భూతలం అగ్నిగోళంలా ఎందుకు మారింది? ప్రకృతి, మారిపోయాయి? అనే అంశాలపై లోతైన పరిశీలన అవసరం. మన చుట్టూ ఉన్న వాతావరణం అవాంఛనీయ రసాయనాలతో నింపబడి కాలుష్యం బారిన పడడం వలన, వాతావరణంలో విష రసాయనిక వాయువుల చేరడం వలన, జల, వాయు దెబ్బతింటున్నది. కాలుష్యం పెరగడం వలన తలెత్తుతున్న సమస్యలను పట్టించుకోకుండా, కాలుష్య నివారణ చర్యలు చేపట్టకుండా, మానవాళితో పాటు భూగ్రహం పదికాలాల పాటు నివాస యోగ్యంగా ఉంటుంది. స్వచ్ఛమైన గాలి, నీరు మన కనీస హక్కుగా పరిగణించాలి. 15 సంవత్సరాల వయసులోనే స్వీడన్కు చెందిన గ్రేటా థన్ బర్గ్ పరిశుభ్రమైన వాతావరణం కోసం, కాలుష్య రహితమైన పర్యావరణం కోసం ప్రపంచ దేశాల అగ్రనేతలను నిలదీసి ప్రశ్నించడమే కాకుండా కాలుష్య రహితమైన వాతావరణం కోసం, భావితరాల కోసం స్వీడన్లో పాఠశాల విద్యార్థులను సమ్మెకు ప్రోత్సహించి, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారు. అమెరికాకు చెందిన రాచెల్ కార్సన్, భారత్కు చెందిన సుందర్ లాల్ బహుగుణ, మేధా పాట్కర్ వంటి పర్యావరణ హితైషులు ప్రజా శ్రేయస్సు కోసం ఎంతగానో పాటుబడ్డారు. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్తో పాటుగా, వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్, ఎర్త్ డే నెట్వర్క్ వంటి అనేక సంస్థలు కాలుష్య రహిత సమాజం కోసం విశేష కృషి చేస్తున్నాయి. కొంతకాలం తర్వాత ఈ భూమిపై ప్రాణవాయువు కొరత ఏర్పడుతుందని, నీటి లభ్యత దుర్లభమవుతుందని, ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోతాయని, తత్ఫలితంగా జీవరాశుల ఉనికి భూమిపై అంతర్ధానమవుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఇది అతిశయోక్తి కాదు. ఇప్పటికే ఇలాంటి పరిస్థితులను చవిచూస్తున్నాం. నగరాలు కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్ మారిపోతున్నాయి. కాలుష్యం వలన మనం పీల్చే గాలిలో నాణ్యత తగ్గిపోయింది. మారుతున్న పర్యావరణ, వాతావరణ పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా ఉంటున్నాయి. ఎల్నినో ప్రభావాన్ని చవిచూస్తున్నాం. ఇలాంటి పరిస్థితులను చక్కదిద్దకుండా వైపు, పర్యావరణం ఎందుకింత కాలుష్య భరితంగా కాలుష్యం వలన పర్యావరణం మానవాళి మనుగడ ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం పొంచి ఉంది. ప్రకృతి విపత్తులన్నీ చాలా వరకు మానవ తప్పిదాల కారణంగానే సంభవిస్తున్నాయి. వరదలు, భూకంపాలు, తుఫానులు, సునామీలు సహజ విపత్తులు. అతివృష్టి వలన వరదలు సంభవించడం, ప్రజా జీవితాన్ని స్తంభింపచేయడం, అనావృష్టి వలన పంటలన్నీ ఎండిపోయి, ఆహారోత్పత్తి దెబ్బతినడం తాగడానికే నీరు లేక కటకట లాడడం మనం చూస్తున్నాం. వీటన్నింటినీ విపత్తులుగా పేర్కొనవచ్చు. తూతూ మంత్రంగా తాత్కాలిక కార్యక్రమాలను చేపట్టడం వలన ఫలితం శూన్యమని గ్రహించాలి. మనం నివసిస్తున్న భూతలం అగ్నిగోళంలా ఎందుకు మారింది? ప్రకృతి, మారిపోయాయి? అనే అంశాలపై లోతైన పరిశీలన అవసరం. మన చుట్టూ ఉన్న వాతావరణం అవాంఛనీయ రసాయనాలతో నింపబడి కాలుష్యం బారిన పడడం వలన, వాతావరణంలో విష రసాయనిక వాయువుల చేరడం వలన, జల, వాయు దెబ్బతింటున్నది. కాలుష్యం పెరగడం వలన తలెత్తుతున్న సమస్యలను పట్టించుకోకుండా, కాలుష్య నివారణ చర్యలు చేపట్టకుండా, మానవాళితో పాటు భూగ్రహం పదికాలాల పాటు నివాస యోగ్యంగా ఉంటుంది. స్వచ్ఛమైన గాలి, నీరు మన కనీస హక్కుగా పరిగణించాలి. 15 సంవత్సరాల వయసులోనే స్వీడన్కు చెందిన గ్రేటా థన్ బర్గ్ పరిశుభ్రమైన వాతావరణం కోసం, కాలుష్య రహితమైన పర్యావరణం కోసం ప్రపంచ దేశాల అగ్రనేతలను నిలదీసి ప్రశ్నించడమే కాకుండా కాలుష్య రహితమైన వాతావరణం కోసం, భావితరాల కోసం స్వీడన్లో పాఠశాల విద్యార్థులను సమ్మెకు ప్రోత్సహించి, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారు. అమెరికాకు చెందిన రాచెల్ కార్సన్, భారత్కు చెందిన సుందర్ లాల్ బహుగుణ, మేధా పాట్కర్ వంటి పర్యావరణ హితైషులు ప్రజా శ్రేయస్సు కోసం ఎంతగానో పాటుబడ్డారు. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్తో పాటుగా, వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్, ఎర్త్ డే నెట్వర్క్ వంటి అనేక సంస్థలు కాలుష్య రహిత సమాజం కోసం విశేష కృషి చేస్తున్నాయి. కొంతకాలం తర్వాత ఈ భూమిపై ప్రాణవాయువు కొరత ఏర్పడుతుందని, నీటి లభ్యత దుర్లభమవుతుందని, ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోతాయని, తత్ఫలితంగా జీవరాశుల ఉనికి భూమిపై అంతర్ధానమవుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఇది అతిశయోక్తి కాదు. ఇప్పటికే ఇలాంటి పరిస్థితులను చవిచూస్తున్నాం. నగరాలు కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్ మారిపోతున్నాయి. కాలుష్యం వలన మనం పీల్చే గాలిలో నాణ్యత తగ్గిపోయింది. మారుతున్న పర్యావరణ, వాతావరణ పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా ఉంటున్నాయి. ఎల్నినో ప్రభావాన్ని చవిచూస్తున్నాం. ఇలాంటి పరిస్థితులను చక్కదిద్దకుండా వైపు, పర్యావరణం ఎందుకింత కాలుష్య భరితంగా కాలుష్యం వలన పర్యావరణం మానవాళి మనుగడ సాగించడం దుర్లభం. ఇతర జీవరాశుల అస్థిత్వం కొనసాగితేనే పయనించడం శ్రేయస్కరం కాదు. ఆకలి, దరిద్రం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, పారిశుధ్య లోపం, తాగునీటి సమస్య, కాలుష్యం, పర్యావరణ విధ్వంసం, వాతావరణ మార్పులు, ఆకస్మిక ప్రళయాలు, ప్రకృతి విలయాలు, యుద్ధాలు ఇత్యాది సమస్యలతో ప్రపంచ మానవాళి కొట్టుమిట్టాడుతున్నది. కాలుష్యాన్ని అరికట్టకుండా కాలం వెళ్ళదీయడం బాధ్యతారాహిత్యం. ప్రపంచాన్ని జలకాలుష్యం, వాయు కాలుష్యం పట్టిపీడిస్తున్నాయి. చైనా, ఇండియా, బంగ్లాదేశ్, నేపాల్ తదితర దేశాల్లో వాయుకాలుష్యం విపరీతంగా పెరుగుతున్నది. ఉక్రెయిన్, గాజా, కాంగో దేశాల ప్రజలు వివిధ కారణాల వలన అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాయు కాలుష్యం మానవ ఆయుఃప్రమాణాన్ని అమాంతం తగ్గించేస్తున్నది. ప్రకృతిని పరిహసించి, పర్యావరణాన్ని హరించి భూతలంపై జీవ సమతుల్యాన్ని దెబ్బతీసిన మానవుడు తన వినాశనాన్ని తానే కొని తెచ్చుకోవడం విడ్డూరం. ఏది ఏమైనా పాలకుల తీరుతో ముమ్మందు మరింత జటిలమయ్యే అవకశం లేకపోలేదు. ఇప్పటికైనా సరైన ప్రణాళికలు రచించి కాలుష్య భూతాన్ని తరిమికొట్టాలని నిపుణులు సూచిస్తున్నారు.

భవన నిర్మాణ నిబంధనల్లో మార్పులు

మొదటిపేజీ తరువాయి..

ముసాయిదా తయారీలో నిమగ్నమయ్యారు. ఉమ్మడి ఏపీ ప్రభుత్వ హయాంలో 2012లో జారీ చేసిన భవన నిర్మాణ నిబంధనలే ఇప్పటికీ ప్రధానంగా అమలవుతున్నాయి. అవసరాలకు అనుగుణంగా మధ్యమధ్యలో మార్పులు చేసినప్పటికీ ఇప్పటివరకు మొత్తం 62 సార్లు సవరణలు చేపట్టారు. 2016లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా నిర్మాణదారులకు ఊరట కల్పించేలా పలు కీలక మార్పులు తీసుకొచ్చింది. నిర్మాణ అనుమతుల్లో జాప్యాన్ని నివారించడం, అనుమతుల కాలపరిమితిని పెంచడం వంటి చర్యలు చేపట్టింది. అయితే విడివిడిగా చేసిన ఈ మార్పులన్నింటినీ సమీక్షించి ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా సమగ్ర భవన నిర్మాణ నియమావళిని తీసుకురావాలని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తోంది. కొత్త సంస్కరణల్లో ప్రధానంగా సెట్బ్యాక్ నిబంధనలను సరళీకరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రస్తుతం రోడ్డు వెడల్పు, స్థలం విస్తీర్ణం, భవనం ఎత్తు ఆధారంగా సెట్బ్యాక్లను నిర్ణయిస్తున్నారు. ఉదాహరణకు 100 నుంచి 200 చదరపు మీటర్ల స్థలంలో 10 మీటర్ల ఎత్తుతో భవనం నిర్మించాలంటే ఎదురుగా ఉన్న రోడ్డు వెడల్పు 36 అడుగులైతే 1.5 మీటర్లు, 54 నుంచి 72 అడుగుల మధ్య ఉంటే మూడు మీటర్ల సెట్బ్యాక్ వదలాలి. ఈ నిబంధనలను వివిధ కేటగిరీలుగా విభజించి, ప్రస్తుతం ఉన్న దూరాలను గరిష్ఠంగా 20 శాతం వరకు తగ్గించే ప్రతిపాదనలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ మార్పులు అమల్లోకి వస్తే స్థలంలో నిర్మాణానికి ఉపయోగించుకునే విస్తీర్ణం పెరుగుతుంది. సొంత ఇళ్లు నిర్మించుకునే వారికి అదనపు స్థలం అందుబాటులోకి రావడంతోపాటు బిల్డర్లకు కూడా నిర్మాణపరంగా ప్రయోజనం కలుగుతుందని అంచనా వేస్తున్నారు. చిన్న స్థలాల యజమానులకు ఊరట కలిగించేలా ప్రస్తుతం 75 గజాల వరకు ఉన్న స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి అనుమతులు అవసరం లేని పరిమితిని 100 గజాలకు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. ఈ మార్పు అమల్లోకి వస్తే చిన్న స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునే వారికి అనుమతుల ప్రక్రియ మరింత సులభమవుతుంది. అలాగే సెల్లార్ నిర్మాణానికి సంబంధించిన నిబంధనల్లోనూ మార్పులు చేయాలని భావిస్తున్నారు. ప్రస్తుతం కనీసం 900 గజాల స్థలంలో నిర్మించే భవనాలకే సెల్లార్ నిర్మాణానికి అనుమతి ఇస్తుండగా.. ఈ పరిమితిని 600 గజాలకు తగ్గించే ఆలోచనలో ఉన్నారు. దీనివల్ల మధ్యస్థాయి స్థలాల్లో నిర్మించే భవనాలకు కూడా పార్కింగ్ సౌకర్యం కల్పించే అవకాశం ఏర్పడుతుంది. నగరాల్లో పార్కింగ్ సమస్యలు తీవ్రంగా మారుతున్న నేపథ్యంలో సెల్లార్ల నిర్మాణానికి మరింత వెసులుబాటు కల్పించాలని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం 750 నుంచి 1000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించే భవనాలకు ఒక సెల్లార్కు మాత్రమే అనుమతి ఉంది. దీనిని రెండు సెల్లార్లకు పెంచాలనే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే అపార్ట్మెంట్లు, వాణిజ్య భవనాల్లో పార్కింగ్ స్థలం పెరిగే అవకాశం ఉంది. రోడ్లపై వాహనాల పార్కింగ్ ఒత్తిడిని తగ్గించేందుకు కూడా ఇది దోహదపడుతుందని భావిస్తున్నారు. బిల్డర్లకు ఇబ్బందిగా మారుతున్న మార్టిగేజ్ నిబంధనలను కూడా ప్రభుత్వం సమీక్షిస్తోంది. ప్రస్తుతం నిర్మాణ అనుమతుల సమయంలో నిర్దేశిత కొంత భవన విస్తీర్ణాన్ని లేదా ఆస్తి భాగాన్ని మార్టిగేజ్ చేయాల్సి వస్తోంది. దీనివల్ల నిర్మాణం పూర్తయిన తర్వాత కూడా కొన్ని భవనాలను పూర్తిస్థాయిలో విక్రయించలేకపోతున్నామని బిల్డర్లు చెబుతున్నారు.

కృష్ణా జలాల్లో తెలంగాణకు కాంగ్రెస్ ద్రోహం

మొదటిపేజీ తరువాయి..

28 శాతం మాత్రమే దక్కిందన్నారు. గతంలో కేసీఆర్ తుమ్మిళ్ల లిఫ్ట్ ఏర్పాటు చేసి ఆర్డీఎస్ను కాపాడారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనను చూస్తే తెలంగాణలో అసలు సర్కార్ నడుపుతున్నారా లేక సర్కస్ నడుపుతున్నారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఒకవైపు తాగునీటికి కష్టంగా ఉందని, బండ్లు కడగొద్దని, తక్కువ నీళ్లతో స్నానం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి చెబుతుంటే, మరోవైపు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాత్రం హైదరాబాద్లో తాగునీటి సమస్య లేదని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో సమైక్య పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీశైలంలో పొక్కగొట్టి పోతిరెడ్డిపాడు ద్వారా జలదోపిడీకి పాల్పడితే తెలంగాణ కాంగ్రెస్ నేతలు కనీసం అడ్డుకోలేదని విమర్శించారు. నేడు కూడా నాగార్జున సాగర్లో 510 అడుగుల దిగువన సారంగం తవ్వి, డెడ్ స్టోరేజీ నుంచి ఏపీ సీఎం చంద్రబాబు ఏకంగా 90 టీఎంసీల నీటిని తరలించుకుపోతుంటే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కనీసం పట్టించుకోవడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన నల్లగొండ, ఖమ్మం, మహబూబ్నగర్ జిల్లాల ప్రజల ప్రయోజనాలకు రేవంత్ రెడ్డి తీరని ద్రోహం చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కరువు, వలస జిల్లాగా ఉండే ఉమ్మడి పాలమూరు జిల్లాకు బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నీళ్లు ఇచ్చారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ కష్టాలు మొదలయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుతం నాగార్జున సాగర్లో 52 టీఎంసీల నీళ్లు మాత్రమే ఉన్నాయని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఏపీ నీళ్లను కొల్లగొడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఏపీ జలదోపిడీని అడ్డుకోవడానికి కృష్ణా నదీ యాజమాన్య బోర్డు వద్ద ఒక్క నిరసనైనా వ్యక్తం చేశారా అని ప్రశ్నించారు.

గతంలో ఇచ్చిన హామీలు ఏమైయ్యాయి సీఎం గారు!

మొదటిపేజీ తరువాయి..

స్థానికులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వినూత్నంగా నిరసన తెలిపారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటనకు రానున్న నేపథ్యంలో, స్థానికంగా నిలిచిపోయిన, రద్దయిన అభివృద్ధి పనుల అంశం చర్చనీయాంశంగా మారింది. గత దీఆ ప్రభుత్వ హయాంలో మంజూరై, ప్రస్తుత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ సిద్దిపేటలో పలుచోట్ల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్ పర్యటన సందర్భంగా ఈ తరహా వినూత్న నిరసనలు స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా పిల్లర్ల దశలోనే నిలిచిపోయిన వెటర్నరీ కళాశాల భవనం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. తమ కళాశాలను ఎప్పుడు ప్రారంభిస్తారంటూ భవనం ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లుగా ఒకవైపు, తమకు కళాశాలను తిరిగి కేటాయించాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నట్లుగా మరోవైపు ఈ ఫ్లెక్సీలలో పేర్కొన్నారు. వెటర్నరీ కళాశాలతో పాటు శిల్పారామం, 1000 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, సిద్దిపేట- ఇల్లంతకుంట రహదారి, అలాగే మార్కెట్ నిర్మాణ పనుల వద్ద కూడా ఈ ఫ్లెక్సీలను ప్రదర్శించారు. ఆగిపోయిన ఈ అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ప్రారంభించి కొనసాగించాలని ఆయా ఫ్లెక్సీల ద్వారా స్థానికులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

అర్హులైన ప్రతి కుటుంబ సభ్యుడికీ బీమా

మొదటిపేజీ తరువాయి..

సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లకు సూచించారు. బుధవారం హైదరాబాద్లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గురువారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఈ ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని సిద్దిపేటలో ప్రారంభించనున్నారు. ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీతో పాటు మున్సిపాలిటీల్లోని ప్రతి వార్డులోనూ ఈ కేంద్రాలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అర్హత కలిగిన కుటుంబ సభ్యులందరూ నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పథకం నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రత్యేక యాప్ను రూపొందిస్తున్నట్లు తెలిపారు.

జీవితానికి ధీమా

మొదటిపేజీ తరువాయి..

పరిగణనలోకి తీసుకుంటారు. నమోదు పూర్తయిన తర్వాత గరిష్ఠ వయోపరిమితి దాటినా, కనీసం ఏడాది పాటు పూర్తి బీమా కవరేజీ వర్తిస్తుంది. గడువు: దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియను నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. అర్హులైన వారందరూ సులభంగా చేరేందుకు గ్రామాలు, వార్డుల్లో ప్రత్యేక సహాయక నమోదు శిబిరాలను నిర్వహిస్తారు. శిబిరాలకు రెండు రోజుల ముందే దండోరా, ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పిస్తారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, పట్టణాల్లో వార్డు అధికారి ఇన్ఛార్జిలుగా వ్యవహరిస్తారు. పౌరసరఫరాల శాఖ వద్ద ఉన్న ఆహారభద్రత (రేషన్) కార్డుల డేటా ఆధారంగా వివరాలు నమోదు చేస్తారు. రేషన్ కార్డు లేని కుటుంబాలకు ప్రత్యేక కోడ్ కేటాయించి, విడిగా దరఖాస్తు ఫారాల ద్వారా నమోదు చేస్తారు. ఇతర జిల్లాల రేషన్ కార్డు ఉన్నవారు కూడా సమీప శిబిరంలో దరఖాస్తు చేసుకోవచ్చు. నమోదు సమయంలోనే నామినీ వివరాలను సేకరిస్తారు. ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలు ఉంటే, రూ. 5 లక్షల్లో క్లెయిమ్ వాటాలు ఎలా అందుతాయో అధికారులు ముందే స్పష్టంగా వివరిస్తారు. రాష్ట్రంలో వివిధ శాఖల పరిధిలో అమలవుతున్న బీమా పథకాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తేవాలని సీఎం రేవంత్రెడ్డి అధికారులను ఆదేశించారు.

మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది లతీఫ్ భట్ హతం

మొదటిపేజీ తరువాయి..

మృతిచెందాడు. మొదట సోమవారం నాడు లారూ ఏరియాలో జరిగిన ఎన్కౌంటర్లో ఆమ కమాండర్ లతీఫ్ భట్ బుల్లెట్ గాయాలతో తప్పించుకున్నాడు. అయితే ఆ ఎన్కౌంటర్లో ఉమర్ నసీర్ దార్ అనే మరో టెర్రరిస్ట్ హతమయ్యాడు. రూ.15 లక్షల రివార్డు ఉన్న మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది లతీఫ్ భట్ను సైన్యం, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్త ఆపరేషన్లో హతమార్చాయి. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత అతడి ఆచూకీ పసిగట్టిన భద్రతా బలగాలు ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. లొంగిపోవాలని అధికారులు వీడియో కాల్ ద్వారా నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ, లతీఫ్ అందుకు నిరాకరించాడు. దీంతో తెల్లవారుజామున ఎదురుకాల్పులు జరిగాయి. కొన్ని గంటలపాటు శ్రమించిన సీఆర్పీఎఫ్ బలగాలు, ఆర్మీ కాల్పులు జరిపి ఓ ప్రార్థనా మందిరంలో నక్కిన టెర్రరిస్టును మట్టుబెట్టాయి. నవంబర్ 11న సీఆర్పీఎఫ్ దళాలపై దాడికి ముందు లతీఫ్ భట్ కుల్గాంలోని మీర్ బజార్, అక్రాన్ హబ్లిస్, కిలామ్ ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించినట్లు సీసీటీవీ ద్వారా సైన్య గుర్తించింది. పలు హైప్రొఫైల్ ఉగ్రదాడుల్లో అతడు ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. లతీఫ్ భట్ ఒక మసీదులోకి ప్రవేశించి తలదాచుకున్నాడు. అక్కడ దాక్కుని సైతం భద్రతా బలగాలపై కాల్పులకు తెగబడ్డాడు. అయితే మసీదుకు ఏమాత్రం నష్టం కలగకుండా బలగాలు అత్యంత సంయమనంతో వ్యవహరించి, అతడిని బయటకు వచ్చి లొంగిపోవాలని కోరాయి. ఎస్పీతో పాటు 9 రాష్ట్రీయ రైఫిల్స్ అధికారులు అతడికి ఫోన్ అందించి, వీడియో కాల్ ద్వారా నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. లౌడ్ స్పీకర్ల ద్వారా కూడా పలుమార్లు హెచ్చరికలు చేసినా.. అతడు లొంగిపోవడానికి నిరాకరించి కాల్పులు జరిపాడు.

యువతను కాపాడుకోవడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభమైన ఈ భేటీ మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగింది. కేంద్ర మంత్రులతో పాటు కార్యదర్శి స్థాయి ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. సుమారు 40 నిమిషాల పాటు మాట్లాడిన మోదీ.. దేశ భవిష్యత్తు అయిన పిల్లలు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆకాంక్షించారు. నషా ముక్త్ భారత్ సాధనకు అందరూ సమష్టిగా కృషి చేయాలని స్పష్టం చేశారు. వామపక్ష తీవ్రవాదం, నక్సల్స్ హింసను నియంత్రించేందుకు ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రయత్నాలు చేసిందో.. అదే పట్టుదలతో మాదకద్రవ్యాల సమస్యను కూడా ఎదుర్కోవాలని సూచించారు. ఈ ఏడాది ఆగస్టులోనే 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని మోదీ ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో దేశంలో తీవ్ర పేదరికం గణనీయంగా తగ్గిన అంశంపైనా చర్చ జరిగింది. ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదికకు సంబంధించిన వివరాలను ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి అనురాధ ఠాకూర్ పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇటీవలి సంవత్సరాల్లో దేశ ఆర్థిక వృద్ధి, ప్రభుత్వ మూలధన వ్యయం, మౌలిక సదుపాయాల విస్తరణ పేదరికం తగ్గడానికి దోహదపడ్డాయని ఆమె పేర్కొన్నట్లు సమాచారం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల శాఖలు సమన్వయంతో చేపట్టిన చర్యల వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని వివరించారు. అనంతరం ఆరుగురికి పైగా వివిధ శాఖల కార్యదర్శులు పేదరిక నిర్మూలనకు సంబంధించి తమ అభిప్రాయాలను వెల్లడించారు.

అదృష్టం కొద్దీ సీఎం అయ్యావు

మొదటిపేజీ తరువాయి..

కొడంగల్, మధిర, హుజూర్నగర్ నియోజకవర్గాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని.. మునుగోడు అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నిధులు ఇవ్వకపోతే మరో కురుక్షేత్రం తప్పదని హెచ్చరించారు. అంతేకాదు.. సీఎం రేవంత్ రెడ్డి పదవిలో ఇంకో 2 ఏళ్లే ఉంటారంటూ సంచలన వ్యాఖ్యలు చేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మునుగోడు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న రాజగోపాల్ రెడ్డి.. నిధుల కేటాయింపులో జరుగుతున్న వివక్షపై తన అసంతృప్తిని బహిరంగంగానే వ్యక్తం చేశారు. తెలంగాణ అంటే కేవలం కొడంగల్, మధిర, హుజూర్నగర్ మాత్రమేనా అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలకే అధిక ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. అప్పట్లోనూ తాను నిధుల కోసం పోరాటం చేశానని, ఇప్పుడు కూడా అదే పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గం కొడంగల్కు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిరకు.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్నగర్కు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు.

మౌనం రాజ్యాంగ మార్గదర్శకం

మొదటిపేజీ తరువాయి..

సమానంగా చూడాలని బలవంతం చేయలేదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఆ గుర్తింపు సమాజం నుంచే రావాలని అభిప్రాయపడ్డారు. విద్యావేత్త ఫైజాన్ ముస్తఫా ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ప్రసంగించారు. సౌభ్రాతృత్వమే మానవ శ్రేయస్సుకు, సామూహిక ప్రయోజనానికి వారధి అని అన్నారు. తమ పొరుగువారి స్థితిగతుల పట్ల స్త్రీ, పురుషులు ఉదాసీనంగా ఉన్నచోట ఈ రెండూ సాధ్యం కావని స్పష్టం చేశారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సౌభ్రాతృత్వాన్ని ఎంతో ఆవశ్యకమైనదిగా భావించారు. దానిని భారతీయులందరి మధ్య ఉండే

దివ్యాంగుల సదరం నిర్వహణ పై విజిలెన్స్ విచారణ చేపట్టాలి. ఇసాక్ అలీ డిమాండ్

నిర్మల్ టౌన్ : నవంబర్ 18 (ప్రజాజ్యోతి)





ఈ మధ్య ప్రధాన వార్త పత్రికల్లో సదరం సర్టిఫికెట్ల జారీ విషయంలో అవకతవకలు జరిగినట్టు ఆర్టికల్స్ వచ్చాయని స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ అన్నారు. బుధవారం సంఘ భవనంలో మాట్లాడుతూ గత రెండు మూడు సంవత్సరాలుగా ఈ విషయంపై స్పందన సంఘం తరఫున ఫిర్యాదులు చేశామని కానీ ఎలాంటి స్పందన రాలేదని తెలిపారు. ఇకనైనా సదరం సర్టిఫికెట్ల జారీ లలో అవకతవకలపై విజిలెన్స్ విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

ఉపాధికి గ్యారంటీ.. వికసిత్ భారత్ జి రామ్ జి

ఏపీవో జాగ్దేరావు

బోథ్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి):

ఉపాధికి గ్యారెంటీ వికసిత్ భారత్ జి రామ్ జి అని ఏపీవో జాగ్దే రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని దన్నూరు బి గ్రామంలో చేపడుతున్న ఉపాధి



పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని ఉపాధిని పొందాలని సూచించారు. ఏమైనా సందేహాలుంటే మమ్మల్ని సంప్రదించాలని కూలీలకు తెలిపారు. సమయపాలన పాటించాలని, అలాగే తప్పకుండా ఫోటోలను తీసుకొని వెళ్లాలని తెలిపారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పనులను చేపట్టేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి ఏ నరేష్ ఎఫ్ ఏ మహేందర్ గౌడ్, భూమన్న,ఉప సర్పంచ్ కారం సుజాత, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

బంధం రేగడ్‌లో పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నేరడిగొండ నవంబర్ 18 (ప్రజాజ్యోతి):

గ్రామాల సమగ్ర అభివృద్ధి ద్వారానే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందని బోథ్



ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. మండలంలోని బంధం రేగడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పంచాయతీ భవనం కేవలం కట్టడం మాత్రమే కాదని, ప్రజా సమస్యల పరిష్కారానికి, పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రధాన వేదికగా నిలుస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, 'పల్లె ప్రగతి'తో పారిశుద్ధ్యం, పచ్చదనం, అంతర్గత రహదారుల రూపురేఖలు మార్చారని కొనియాడారు. కేసీఆర్ దూరదృష్టి వల్లే తెలంగాణ గ్రామాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు. బంధం రేగడ్ గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాపన్‌పేటలో జన సురక్ష ఆర్థిక అవగాహన సదస్సు

బెజ్జూర్ నవంబర్18(ప్రజాజ్యోతి): మండలంలోని పాపన్‌పేట గ్రామంలో బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకుఅదికారుల ఆధ్వర్యంలో జన సురక్ష ఆర్థిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకుతెలంగాణా గ్రామీణ బ్యాంకు అందిస్తున్న వివిధ సేవల గురించి వివరించారు. ప్రభుత్వ పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన .ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన , ముద్ర రుణ పథకాల గురించి అవగాహన కల్పించారు. అలాగే బ్యాంకు ద్వారా అందించే రుణ సదుపాయాలు, రుణాలపై వడ్డీ, పొదుపు ప్రాముఖ్యత, ఆర్థిక లావాదేవీల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ బ్యాంకు సేవలను, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు చేతన్.జనార్దన్.మెహన్.సాయికూమార్.రాజశేఖర్ . శివకుమార్.బ్యాంక్ సిబ్బంది .ఐకెపి సిబ్బంది గ్రామ సర్పంచ్ బుజాడి అనసూర్య..ఉప సర్పంచ్ దన్నూరి శ్రీకాంత్ .కార్యదర్శి.పాల్గొన్నారు.

మేము బిజెపి లోనే ఉన్నాం

సన్మానం పేరిట మమ్మల్ని కేటీఆర్ దగ్గరికి తీసుకెళ్లారు
కందువాలు కప్పుతారని అనుకోలేదు
ఎమ్మెల్యే రామారావు పటేల్ వెంటే ఉంటాం

బాసర నవంబర్ 18 (ప్రజాజ్యోతి):

సర్పంచుల సన్మానం పేరిట మమ్మల్ని హైదరాబాద్ కు తీసుకెళ్లి కేటీఆర్ సమక్షంలో కందువాలు కప్పించడం సరికాదని, మేము బిజెపి లోనే ఉన్నామని, ఎమ్మెల్యే రామారావ్ పటేల్ వెంటే ఉంటామని తానూర్ మండలం లోని జాల (బి) సర్పంచ్ శేషరావ్ పటేల్, ఉప సర్పంచ్ అంకుష్ తోండాల సర్పంచ్ మీరేకర్ మాధవ్ అన్నారు.. ఉదయం వేళ ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో ఎమ్మెల్యే రామారావ్ పటేల్ ను కలిసి బిజెపి కందువా



కప్పుకొని వారు మాట్లాడారు. సన్మానం కు రమ్మంటే వెళ్ళామని తాము బి ఆర్ఎస్ లో చేరడం అసత్య ప్రచారమన్నారు. ఈ సందర్భంగా తానూర్ మండల బిజెపి అధ్యక్షులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మాయమాటలు చెప్పి బిజెపి సర్పంచ్ ల ను తీసుకెళ్లడం సరికాదన్నారు. ప్రజాక్షేత్రంలో గెలవని వారు ప్రజల మన్ననలు పొందని వారు ఇలాంటి కపట నాటకాలు ఆడుతున్నారన్నారు. ఇంకోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే బిజెపి తరఫున తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అబద్ధ ప్రచారాలు, మాయ మాటలు ఎప్పుడు సాగవని ఇకనైనా తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. సోషల్ మీడియాలో ప్రచారం కోసం, ఆర్భాటాల కోసం ఇలాంటి చర్యలకు ఒడిగట్టితే తగిన రీతిలో సమాధానం చెప్పాల్సి వస్తుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే రామారావ్ పటేల్ ముందుకు సాగుతున్నారని నియోజకవర్గంలో వందమందికి పైగా సర్పంచ్ లను గెలిపించుకున్న చరిత్ర తమ నాయకునిదేనన్నారు. ప్రజా బలం ముందు, ప్రజల ఆశీర్వాదం ముందు ఎవరి కుట్రలు కుతంత్రాలు పనిచేయవన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 18 ,(ప్రజాజ్యోతి):

నిర్మల్ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు



వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం నిర్మల్ పట్టణంలో ప్రస్తుతం నిర్వహించబడుతున్న ప్రభుత్వ వైద్య కళాశాలలో సంబంధిత అధికారులతో, నూతన వైద్య కళాశాల నిర్మాణ వివరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య కళాశాల నిర్మాణ పురోగతిని శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అన్ని విధాలైన సౌకర్యాలతో కూడిన వైద్య కళాశాల నిర్మించాలన్నారు. వైద్య విద్యను అభ్యసించేందుకు వీలుగా అన్ని విభాగాలను ఏర్పాటు చేయాలన్నారు. పనులన్నీ గడువులోగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. చేపట్టిన పనులు నాణ్యవంతంగా ఉండాలన్నారు. విద్యార్థుల వసతి నివాసాల నిర్మాణాలు కూడా పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో వైద్య విద్యను అభ్యసించి, వసతి పొందేందుకు అనుగుణంగా నిర్మాణాలను చేపట్టాలన్నారు. కళాశాల నిర్మాణ పనులు అన్నింటిని తానే స్వయంగా ప్రతి వారం సమీక్షిస్తానని పేర్కొన్నారు.
ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి రాజేందర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, ఆర్ అండ్ బి ఎఈ అంజనేశ్వర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, జిల్లా ఇరిగేషన్ కార్యాలయం లలో టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం

మంచిర్యాల, 18, నవంబర్ (ప్రజాజ్యోతి):

టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయం మంచిర్యాల, జిల్లా ఇరిగేషన్ కార్యాలయం లో



పనిచేస్తున్న దాదాపు 60 మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులు బుధవారం సభ్యత్వం తీసుకున్నారు . ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టిఎన్జీవో సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుందని, మంచిర్యాల జిల్లాలోని ఇంకా మిగిలిన యూనిట్లో సభ్యత్వ నమోదును అతి తొందరలోనే పూర్తి చేసి పూర్తిచేసి రాష్ట్రంలోనే మన మంచిర్యాల జిల్లా మొదటి స్థానంలో ఉంటుందని అన్నారు . అదేవిదంగా రాష్ట్రం లోనే మంచిర్యాల జిల్లా ఆదర్శంగా ఉండాలన్నారు . ఈ సభ్యత్వ నమోదు



కార్యక్రమంలో టిఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ కార్యదర్శి అజయ్ ఉపాధ్యక్షులు ప్రకాష్ రెవెన్యూ శాఖ ఇరిగేషన్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

బడి పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే భావి భారతానికి ప్రగతి పథం

జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డా సుధాకర్ నాయక్

మంచిర్యాల, 18, నవంబర్ (ప్రజాజ్యోతి):

బడి పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే భావి భారతానికి ప్రగతి పథం అని మంచిర్యాల జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డా సుధాకర్ నాయక్ అన్నారు . మంచిర్యాల పట్టణంలోని హైటెక్ సిటీ లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వాహించారు . ఆర్ బి ఎస్ కే బృందం





ద్వారా విద్యార్థులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు, పారామెడికల్ ఆప్తల్మిక్ ఆఫీసర్ ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ కంటి పరీక్షలు, పాత మంచిర్యాల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హెచ్ పి వి టీకా కార్యక్రమం చేపట్టారు .ఈ నేపథ్యంలో పర్యవేక్షణకు వచ్చిన జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డా సుధాకర్ నాయక్ మాట్లాడారు. పాఠశాల విద్యార్థుల ఆరోగ్యానికి ప్రథమ ప్రధాన్యత ఇస్తున్నామని , ఆర్ బి ఎస్ కే బృందాల ద్వారా ప్రతి పాఠశాల ప్రతి అంగన్వాడి కేంద్రం మరియు హాస్టల్లో విద్యార్థులందరికీ సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . జిల్లా అందత్వ నివారణ సమితి ద్వారా జిల్లాలోని విద్యాలయాలన్నింటిలోని ఆరో తరగతి నుండి పదో తరగతి విద్యార్థులందరికీ కంటి పరీక్షలు చేసి వారికి సంబంధించిన కంటి అద్దాలను ఉచితంగా అందజేయనున్నామని, 14-15 సంవత్సరాల వయసు గల బాలికలందరికి ఉచితంగా ఖరీదైన హెచ్ పి వి టీకాలు అందిస్తున్నామని ఈ విషయాన్ని తల్లిదండ్రులు గమనించి పిల్లలకు టీకా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని గురుకుల పాఠశాలలో కేజీబీవీ లలో మోడల్ స్కూల్ లలో హాస్టల్లో విద్యార్థులకు అన్ని రకాల పోషకాలు అందే విధంగా ఆహార పదార్థాలు అందిస్తున్నారని పిల్లలు వాటిని తప్పకుండా తినాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆర్బీఎస్కే వైద్యులు రాము రజిత లు, పాఠశాల ప్రిన్సిపల్ రజిత, వైస్ ప్రిన్సిపల్ సాయి ప్రియ, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సి హెచ్ ఓ నాందేవ్, పారామెడికల్ ఆప్తాల్మిక్ అధికారి శంకర్, ఆర్ బి ఎస్ కే సిబ్బంది స్రవంతి ప్రత్యూష, ఆప్టోమెట్రీషియన్స్ రాజశేఖర్, రత్న లీల, పాఠశాల స్టాఫ్ నర్స్ రమాదేవి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సింగరేణి వ్యాప్తంగా జనరల్ మేనేజర్ కార్యాలయాల ఎదుట గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు షురూ ..

సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డును వెంటనే ప్రారంభించాలి
ప్రతినెల మెడికల్ బోర్డు నిర్వహించి హాజరైన కార్మికులందరినీ అన్ఫిట్ చేయాలి
సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

మంచిర్యాల, 18, నవంబర్ (ప్రజాజ్యోతి):

సంస్థలో మెడికల్ బోర్డును వెంటనే ప్రారంభించి ప్రతినెల మెడికల్ బోర్డు నిర్వహించి మెడికల్ బోర్డు కు హాజరైన కార్మికులందరినీ అన్ఫిట్ చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు . సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను బుధవారం నుంచి సింగరేణి వ్యాప్తంగా అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తేదీ. 18,19 తేదీలలో రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. అందులో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలను కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ



సభ్యులు కలవేన శంకర్ హాజరై దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 1981లో తమ యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మనుబోతులకొమురయ్య చేసిన అగ్రిమెంట్ ప్రకారం 2 సంవత్సరాలు సర్వీస్ ఉండి మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకున్న కార్మికులు అందర్నీ అన్ఫిట్ చేయాలని, 210 మంది డిపెండెంట్ లకు వెంటనే నియామక పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు . డిపెండెంట్లు మెడికల్ ఫిట్ అయిన నేటికీ వారికి నియామక పత్రాలు అందజేయడం లేదని, కేవలం రాజకీయ జోక్యం వల్లనే వారికి నియామక పత్రాలు అందజేయడం లేదని, దీనివల్ల అన్ఫిట్ అయిన కార్మికుల కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులకు గురై రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గుర్తింపు సంఘం ఇచ్చిన సమ్మె నోటీసు సందర్భంగా యాజమాన్యంతో జరిగిన ఒప్పందంలో భాగంగా 1నెల రోజులలోనే నియామక పత్రాలు అందజేస్తామని ఇచ్చిన హామీ నేటికి మూడు నెలలు గడిచిన నియామక పత్రాలు అందజేయకపోవడంతో వారు ఆందోళనకు గురవుతున్నారన్నారని, వెంటనే వారికి నియామక పత్రాలు అందజేయాలని కోరారు . అలాగే రాష్ట్ర ప్రభుత్వం జెన్కో, ట్రాన్స్కో నుంచి సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన దాదాపు 60 వేల కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో జెన్కో ట్రాన్స్కో లకు సింగరేణి నుండి బొగ్గు రవాణా కాకుండా అడ్డుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలో చేపడుతున్నామని ఇప్పటికైనా యాజమాన్యం వెంటనే స్పందించి గుర్తింపు సంఘంతో జరిగిన ఒప్పందంలో భాగంగా 24 డిమాండ్లకు సంబంధించిన సమ్మెలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల దాసు, బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, జిఎం కమిటీ చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, అడ్డు శ్రీనివాస్, సురేష్, ఫిట్ కార్యదర్శిలు గునిగంటి నరసింగారావు, మోతే లచ్చన్న, దాడి రాజయ్య, నవీన్ రెడ్డి, సందీప్, ఆడెపు మల్లికార్జున్, అగ్గుశ్రీకాంత్, ఏరియా కార్యదర్శి సుధాకర్, మహిళా నాయకురాలు సరోజ తదితర నాయకులు మరియు డిపెండెంట్ లు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు జాబితా రూపకల్పనలో పారదర్శకత పాటించాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి,అనర్హులకు చోటు కల్పించరాదు
డిసెంబర్ 30 నాటికి తుది ఓటరు జాబితా ప్రచురణకు చర్యలు
జిల్లాలో ఇప్పటివరకు 22,987 మంది పట్టభద్రుల నమోదు
కేంద్ర ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల నవంబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి): పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటరు జాబితా డి-నోవో (కొత్తగా) జిల్లాల కలెక్టర్లు,జిల్లా ఎన్నికల అధికారులు,ఓటరు జాబితా పరిశీలకులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో పట్టభద్రుల ఓటరు నమోదు,దరఖాస్తుల పరిశీలన,ఓటరు జాబితా రూపకల్పనకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన చర్యలు,సాధించిన పురోగతిని వివరించారు.జోగులాంబ గద్వాల జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 22,987 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నట్లు తెలిపారు.అందిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదించారని,మరో 40 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సైతం నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిశీలించి పూర్తి చేస్తామని తెలిపారు.గత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో జిల్లాలో 14,172 మంది ఓటర్లుగా నమోదు



రూపకల్పన ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి పారదర్శకతతో,పకడ్బందీగా నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.పట్టభద్రుల ఓటరు జాబితా డి-నోవో రూపకల్పనలో ఇప్పటివరకు సాధించిన పురోగతిపై బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు,ఆయా చేసుకున్నట్లు పేర్కొన్నారు.ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ అనంతరం నిర్ణీత విధివిధానాల ప్రకారం తదుపరి ప్రక్రియను పూర్తి చేసి,డిసెంబర్ 30వ తేదీన తుది పట్టభద్రుల ఓటరు జాబితాను ప్రకటించేందుకు జిల్లా యంత్రాంగం అవసరమైన ఏర్పాట్లు చేస్తోందన్నారు.అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం కల్పించడంతో పాటు అనర్హుల పేర్లు జాబితాలో చేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బహిరంగ ప్రకటనలు,వార్తాపత్రికల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించామని,రాజకీయ పార్టీల ప్రతినిధులు,ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల సంఘాలు తదితర సంస్థల సహకారంతో నమోదు ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నామని వివరించారు.సామూహికంగా సమర్పించే దరఖాస్తులను సైతం నిబంధనల ప్రకారం పరిశీలించి,ప్రతి దరఖాస్తుదారుడి అర్హతను స్వతంత్రంగా ధ్రువీకరించిన తర్వాతే ఆమోదిస్తున్నట్లు స్పష్టం చేశారు.
అంతకుముందు ఢిల్లీ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు మాట్లాడుతూ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి చేపట్టిన డి-నోవో ఓటరు జాబితా తయారీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత,కచ్చితత్వం పాటించాలని సూచించారు.అర్హత లేని వ్యక్తులకు ఓటరు జాబితాలో చోటు కల్పించరాదని స్పష్టం చేశారు.ప్రస్తుత ఓటరు జాబితా పూర్తిగా కొత్తగా రూపొందిస్తున్నందున గతంలో ఓటరుగా నమోదైన వారి పేర్లు ఆటోమేటిక్‌గా కొనసాగవని,అర్హులైన ప్రతి ఒక్కరూ నిబంధనల ప్రకారం కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు, రాజకీయ పార్టీలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.దరఖాస్తుదారుల విద్యార్హతలను సంబంధిత ధ్రువీకరణ పత్రాల ఆధారంగా క్షుణ్ణంగా పరిశీలించాలని,తగిన అర్హతలు లేని వారిని జాబితాలో చేర్చరాదని సూచించారు.ఒకే వ్యక్తి పేరు వేర్వేరు ప్రాంతాల్లో నమోదు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దరఖాస్తుల్లో పేరు, తండ్రి పేరు, చిరునామా తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు.అనుమానాస్పద దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సరైన ఆధారాలతో నిర్ణయాలు తీసుకో



వాలని సూచించారు. ఓటర్ల సంఖ్య పెంచడం కంటే అర్హులైన వారితో నాణ్యమైన ఓటరు జాబితా రూపొందించడం ముఖ్యమని పేర్కొన్నారు.ఓటరు నమోదు ప్రక్రియకు వినియోగించే సాఫ్ట్‌వేర్, ఆన్‌లైన్ వ్యవస్థలను ముందుగానే పూర్తిస్థాయిలో పరీక్షించాలని,సాంకేతిక సమస్యలు,అనువాద లోపాలు,దరఖాస్తు కేంద్రాల్లో ఎదురయ్యే ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అలాగే, ఓటరు జాబితా తయారీలో ప్రతి దశలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి,వారి అభ్యంతరాలు,సూచనలను నమోదు చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.
ఓటరు జాబితా పరిశీలకులు క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తుల పరిశీలన, అర్హతల నిర్ధారణ,ధ్రువీకరణ ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు.గత సమావేశంలో సూచించిన ప్రత్యేక ఓటరు నమోదు డ్రైవ్ నిర్వహణపై వివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో మంజుల,వివిధ మండలాల తహసీల్దార్లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ నియంత్రణలో వనపర్తికి 'సురక్షిత్' గుర్తింపు

- 95-95-95 లక్ష్యాల సాధనలో మెరుగైన ప్రగతి.. రాష్ట్రంలోని 20 జిల్లాల్లో చోటు

వనపర్తి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి): హెచ్ఐవీ నివారణ, నియంత్రణ కార్యక్రమాల్లో మెరుగైన ప్రగతి కనబరిచిన వనపర్తి జిల్లాకు 'సురక్షిత్' గుర్తింపు లభించింది. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (నాకో) నిర్దేశించిన 95-95-95 లక్ష్యాల సాధనలో జిల్లా మెరుగైన పనితీరు కనబరిచింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ కేటగిరీకి ఎంపికైన 20 జిల్లాల్లో వనపర్తి చోటు దక్కించుకుంది. ఈ సందర్భంగా తెలంగాణ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ



డిప్యూటీ డైరెక్టర్ పి. మేఖల బుధవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఐవీ నియంత్రణలో జిల్లాలో సాధించిన ప్రగతిని అధికారులు వివరించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారిలో 95 శాతం మందికి వ్యాధి స్థితిపై అవగాహన కల్పించడం, నిర్ధారణ అయిన వారిలో 95 శాతం మందికి ఏఆర్టీ చికిత్స అందించడం, చికిత్స పొందుతున్న వారిలో 95 శాతం మందికి వైరల్ సప్రెషన్ సాధించడం ఈ లక్ష్యాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు లభించిన గుర్తింపును కొనసాగించాలని, హెచ్ఐవీ నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు పరీక్షలు, చికిత్సలను మరింత విస్తృతం చేయాలని అధికారులను ఆదేశించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి నిరంతర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ గుర్తింపు సాధనకు కృషి చేసిన డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్‌తో పాటు వైద్య సిబ్బంది, కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఆర్టీ కేంద్రాల సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్ర మోహన్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలి

పట్టభద్రుల ఓటరు జాబితాపై కసరత్తు
25న ముసాయిదా.. డిసెంబర్ 30న తుది జాబితా

వనపర్తి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి):
పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ఓటరు జాబితా రూపకల్పన ప్రక్రియను పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం

డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ జిల్లాలో ఓటరు నమోదు ప్రక్రియ పురోగతిని వివరించారు. జిల్లాలో పట్టభద్రుల ఓటరు నమోదుకు 29,232 దరఖాస్తులు రాగా, ఇప్పటివరకు 27,961 దరఖాస్తులను పరిష్కరించినట్లు తెలిపారు. ఫారం-18 ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. అర్హులైన పట్టభద్రుల పేర్లు జాబితాలో చేరేలా, అనర్హులు, డబుల్ ఓట్లు నమోదు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ నెల 25న ముసాయిదా ఓటరు జాబితా విడుదల కానున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, తదుపరి ప్రక్రియను సక్రమంగా నిర్వహించి డిసెంబర్ 30న తుది జాబితా ప్రచురించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వినోద్ కుమార్, డీఆర్వో రామ్‌రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

నేడు మఖ్తల్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

-మఖ్తల్ 132కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 18 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని 132/33 కె.వి ఉప కేంద్రంలో మరమ్మత్తుల కారణంగా నేటి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు 33 కేవీ బస్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ వెంకటేష్ ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. 132/33 కెవి సబ్ స్టేషన్ లో నిర్వహించే మరమ్మత్తుల కారణంగా 33 కెవి గూడెబల్లూరు, కృష్ణ, తంగిడి సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. 1.33 కేవీ నారాయణపేట ఊట్కూర్,ఒబ్లాపూర్, లింగంపల్లి, నేరేడుగం, మఖ్తల్ మరియు 2.33 కేవీ కల్వాల్ / పెద్దకడ్మూర్: ముష్టిపల్లి,పస్పుల,కొల్పూర్, కర్నే,మాగనూర్, 3.33 కేవీ ఎక్లాస్‌పూర్: నర్వ,మంథన్ గోడ్ మరియు 4.33 కేవీ ధన్వాడ: బిజ్వార్, గుడిగండ్ల, జక్లేర్,మఖ్తల్
ఈ ప్రాంతాలకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కావున సంబంధిత ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, విద్యుత్ శాఖకు సహకరించాలని కోరడమైనది. పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను యథావిధిగా పునరుద్ధరించడం జరుగుతుందని ఏఈ వెంకటేష్ తెలిపారు.

మందుబాబులకు అడ్డగా మారిన పల్లె ప్రకృతి వనం

ప్రకృతి వనంలో కుప్పలు కుప్పలుగా మద్యం బాటిలు
తమ బాధ్యతను మరిచిన గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 18 (ప్రజా జ్యోతి): పల్లె ప్రకృతి వనాల వల్ల ప్రకృతిలో మార్పులు ఏర్పడి వర్షాలు సమృద్ధిగా కురవాలన్న ఉద్దేశంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ గ్రామాన పల్లె ప్రకృతి వనాల పేరిట ప్రకృతి వనాలను ఏర్పాటు చేసి మొక్కలు నాటిన మొక్కలు ఇప్పుడు అవి ఒక పచ్చని వనంల మారాయి. కానీ అలాంటి ప్రకృతి వనాలను కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ మరీ ముఖ్యంగా గ్రామస్తులపైన ఉంటుంది. వీరందరికీ ఎలాంటి పట్టింపు లేకపోగా ప్రకృతి వనాలు మందుబాబులకు అడ్డగా మారుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం పారేవుల గ్రామంలోని రాత్రి అయితే చాలు పల్లె ప్రకృతి వనంలోకి ప్రవేశించి కొందరు ఆకతాయిలు మద్యం సేవించి,ఖాళీ బాటిళ్లను అక్కడే వదిలేసి వెళ్లడంతో కాసేపైనా పచ్చని చెట్ల కింద సేద తీరేందుకు ప్రకృతి వనం వైపు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ పల్లె ప్రకృతి వనంలో కొందరు ఆకతాయిలు, మందుబాబులు మద్యం సేవించి ఖాళీ సీసాలను, చెత్తను అక్కడే పడేసి వనంలోని వాతావరణాన్ని కలుషితం చేస్తూ అసాంఘిక కార్యకలాపా





లకు పాల్పడుతున్నా గ్రామ సర్పంచ్ గాని, పంచాయతీ సెక్రెటరీగాని పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో పచ్చదనం పెరిగి వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామ గ్రామాన పకృతి వనాల పేరిట కొంత భూమిని కేటాయించి అందులో వివిధ రకాల మొక్కలు నాటి మనకు స్వచ్ఛమైన గాలిన అందించడంతోపాటు వర్షాలు మంచిగా కురవాలన్న ఉద్దేశంతో ప్రకృతి వనాలను ఏర్పాటు చేస్తే గత కొంతకాలంగా కొందరు ఆకతాయిలు,మందుబాబులు ప్రకృతి వనాలను మద్యం సేవించేందుకు అడ్డాలుగా మారుస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. గతంలో ఎలా ఎప్పుడు జరగలేదని గత కొంతకాలంగా ఇది కొనసాగుతుందని, పచ్చని పకృతి వనంలో మద్యం బాటిల్లను చూస్తే అటువైపు వెళ్లాలన్న భయం వేస్తుందని ఇప్పటికైనా గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు ప్రకృతి వనాన్ని కలుషితం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రకృతి వనం పరిసరాల్లో వీధి దీపాలను ఏర్పాటు చేసి వీలైతే పంచాయతీ నిధులతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అంతేకాకుండా ప్రకృతి వనం లో "ఇక్కడ మద్యం సేవించడం, చెత్త వేయడం నిషేధం. అని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు, జరిమానా విధించబడును" అని స్పష్టంగా తెలిపే బోర్డులను ఏర్పాటు చేయాలి గ్రామస్తులు కోరుతున్నారు. అదేవిధంగా మఖ్తల్ నియోజకవర్గంలో ఉన్న పకృతి వనాలను గ్రామ సర్పంచ్ లు,సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ ఎవరు కూడా ప్రకృతి వనాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత

జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం
రెండు వారాల పాటు ప్రత్యేక శిబిరాలు.. దరఖాస్తుల సేకరణ

వనపర్తి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జిల్లావ్యాప్తంగా ఘనంగా ప్రారంభించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం (నవంబర్ 19) సాయంత్రం సిద్దిపేట జిల్లా నుంచి పథకాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో ఒకేసారి ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ పథకం ప్రారంభోత్సవాలను స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. అనంతరం రెండు వారాల పాటు గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తులు సేకరించాలని ఆదేశించారు. దరఖాస్తుల్లో బీమా పొందే వ్యక్తి, నామినీ వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని స్పష్టం చేశారు. పథకం ఉద్దేశం, ప్రయోజనాలు, దరఖాస్తు విధానంపై ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని, గ్రామాల్లో మైక్ ప్రచారం, పోస్టర్లు, కరపత్రాలు, ప్రజా సమావేశాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో పథకం అమలుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తు సేకరించేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఖిమ్యా నాయక్, వినోద్ కుమార్, డీఆర్వో రామ్‌రెడ్డి, డీఆర్డీవో ఉమాదేవి, సీపీఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ,ఎస్టీలు ప్రభుత్వ సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రగతి సాధించాలి

వ్యవసాయ,వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో రాణించాలి
జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి కంపెనీలు సహకరించాలి
విజయవంతమైన వ్యాపారవేత్తల నుంచి స్ఫూర్తి పొందాలి
జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల నవంబర్ 18) ప్రజా జ్యోతి ప్రతినిధి): ఎస్సీ,ఎస్టీలు వ్యవసాయ, వ్యాపార,పారిశ్రామిక రంగాల్లో ఆర్థిక ప్రగతి సాధించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.కేంద్ర సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో యునైటెడ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సహకారంతో బుధవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో నేషనల్ ఎస్సీ,ఎస్టీ హబ్ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ వెండర్ ఎంపవర్‌మెంట్,వ్యాపార నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ,ఎస్సీ,ఎస్టీల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు అందిస్తోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపార,పారిశ్రామిక రంగాల్లో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.



అవసరమైన శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎస్సీ,ఎస్టీలు వివిధ రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం,వివిధ సంస్థల ఆధ్వర్యంలో అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలన్నారు.ప్రభుత్వ పథకాలపై సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించడం వల్ల ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు.ఇటీవల ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పలువురు రైతులను మహారాష్ట్రలో విజయవంతమైన రైతులు సాగు చేస్తున్న పంటలను పరిశీలించేందుకు పంపించినట్లు గుర్తు చేశారు.

జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం

షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి జిల్లా అధికార యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.వ్యవసాయంతో పాటు దాని



అనుబంధ రంగాల్లోనూ మంచి ఆదాయం పొందేందుకు అవకాశాలు ఉన్నాయని,వాటిని వినియోగించుకోవాలని సూచించారు.మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు సైతం బ్యాంకు రుణాలతో వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.విజయవంతమైన వ్యాపారవేత్తలు,పారిశ్రామికవేత్తలు అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను తెలుసుకునేందుకు ఎస్సీ,ఎస్టీలను ప్రభుత్వ ఖర్చుతో ఆయా ప్రాంతాలకు తీసుకెళ్లేందుకు సహకరిస్తామని తెలిపారు.

మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన పెంచుకోవాలి

వ్యాపార,పారిశ్రామిక రంగాల్లోకి ప్రవేశించే ముందు ఉత్పత్తుల తయారీకి అవసరమైన శిక్షణతో పాటు మౌలిక సదుపాయాలు,మార్కెటింగ్ అవకాశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు.మార్కెట్లో డిమాండ్ ఉన్న వస్తువులను ఉత్పత్తి చేయడంతో పాటు వాటిని సమర్థవంతంగా మార్కెటింగ్ చేసుకోవాలని, అవసరమైతే విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.ఇలాంటి అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రగతి సాధించాలని కోరారు.అంతకుముందు కలెక్టర్ నిర్వాహకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం నిర్వాహకులు కలెక్టర్‌ను జ్ఞాపిక,శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రాష్ట్ర చైర్మన్ సోమశేఖర్,ప్రధాన కార్యదర్శి పుట్టపాగ శ్రీనివాస్,జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రఘువర్ధన్,పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్,ఎల్‌డీఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంలో మహిళలకు అగ్రస్థానం

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ఒకేరోజు 2,698 మందికి చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 18, (ప్రజాజ్యోతి): మహిళా సాధికారత, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



అనంతరం లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేలా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళల అభ్యున్నతికి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడుతున్నాయని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులను గుర్తించి ఒకేరోజు 2,698 మందికి పింఛన్ల మంజూరు పత్రాలు అందించడం ప్రజాపాలనకు నిదర్శనమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటికే 5,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా విడతలవారీగా ఇళ్లు అందిస్తామని చెప్పారు. ఇంటి స్థలం ఉన్న అర్హులకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించే విధానాన్ని వివరించారు. పింఛన్ల మంజూరులో రాజకీయ వివక్షకు తావులేదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాల కోసం ఎవరైనా డబ్బులు అడిగితే సహించేది లేదని హెచ్చరించారు. అర్హత ఉండి పింఛన్లు రానివారు క్యాంపు కార్యాలయం, కలెక్టరేట్ లేదా మున్సిపల్ అధికారులను సంప్రదించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రంలో వేలాది మంది లబ్ధిదారులతో పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపించిందన్నారు. ప్రజావాణిలో వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛన్ల కోసం అనేక దరఖాస్తులు వస్తున్నాయని, వాటిని పరిశీలించి అర్హులకు పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పింఛన్ల మంజూరు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ప్రభుత్వ సాయం పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. అజీజ్ ఖాన్, జీడబ్ల్యూఎంసీ కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



గిరిజన సర్పంచ్‌పై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

దేవరుప్పుల, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) : గిరిజన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్‌పై జరిగిన దాడిని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి తీవ్రంగా ఖండించారు.బుధవారం మీడియాతో మాట్లాడుతూ గిరిజన ప్రజాప్రతినిధిపై దాడి చేయడం అమానుషమని, ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటివని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే గిరిజన జాతి బిడ్డలపై దాడులు పెరిగాయని ఆరోపించారు.ప్రజా ప్రతినిధులకే రక్షణ లేకపోతే సామాన్య గిరిజనుల, ప్రజల పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బాధితుడైన గిరిజన సర్పంచ్‌కు తక్షణమే న్యాయం చేయాలని, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి, దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో ఆడిటోరియం, రీడింగ్ హాల్ ప్రారంభం..

రూ.97 లక్షల గ్రంథాలయ సంస్థ నిధులతో నిర్మాణం.
ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి): హనుమకొండ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నూతనంగా నిర్మించిన ఆడిటోరియం, రీడింగ్ హాల్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ



కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. గ్రంథాలయ సంస్థకు చెందిన రూ.97 లక్షల నిధులతో ద్వారా ఈ భవన నిర్మాణ పనులు చేపట్టారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో 500 మంది కూర్చునే సామర్థ్యంతో ఆడిటోరియం ఏర్పాటు చేయగా, మొదటి అంతస్తులో ఆధునిక సౌకర్యాలతో 200 మంది పాఠకులకు సరిపడా రీడింగ్ హాల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ నూతన సౌకర్యాలు విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు, పాఠకులకు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, వివిధ సమావేశాలు, సాహితీ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆడిటోరియం దోహదపడనుంది. ఈ కార్యక్రమంలో ఈఈ పి. అరుణ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఏ. సరిత, డిప్యూటీ లైబ్రేరియన్ కరుణకుమారి, సీనియర్ అసిస్టెంట్ నిఖిల్, గ్రేడ్-2 లైబ్రేరియన్ మల్లికార్జునరావు, గ్రేడ్-3 లైబ్రేరియన్ పురుషోత్తంరాజు, జూనియర్ అసిస్టెంట్ సాయికృష్ణ, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యమే దేశానికి అసలైన బలం!

కులమతాలు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా సమైక్యతను కాపాడుకోవాలి
భిన్నత్వంలో ఏకత్వమే భారతీయతకు ప్రతీక
నేడు జాతీయ సమైక్యతా దినోత్సవం

పర్వతగిరి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) భిన్న భాషలు.. విభిన్న సంస్కృతులు.. భిన్న మతాలు.. అయినా అందరిదీ ఒకే దేశం.. అదే భారతదేశం. ఎన్నో వైవిధ్యాల మధ్య ఐకమత్యంతో ముందుకు సాగడమే భారతీయతకు అసలైన నిదర్శనం. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 19న జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిలవడానికి భిన్నత్వంలో ఏకత్వమే ప్రధాన బలం. అయితే నేటి సమాజంలో కుల, మత, ప్రాంతీయ విభేదాలు అక్కడక్కడా సామాజిక ఐక్యతకు సవాళ్లుగా మారుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పరస్పర గౌరవం, సోదరభావం, సహనం మరింత అవసరం. భిన్న అభిప్రాయాలు ఉన్నప్పటికీ దేశ ప్రయోజనాల విషయంలో అందరూ ఒక్కటిగా నిలవాలి. స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వ విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలి. ముఖ్యంగా యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, మానవతా దృక్పథాన్ని పెంపొందించాలి. గ్రామస్థాయి నుంచే కులమతాలకు అతీతంగా ఐకమత్యాన్ని చాటాలి. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా కృషి చేయాలి. పండుగలు, పర్వదినాలు, సామాజిక కార్యక్రమాల్లో పరస్పర భాగస్వామ్యాన్ని పెంచుకోవాలి.

అలియాబాద్‌లో ఉచిత పశువైద్య శిబిరం..

పరకాల, నవంబర్ 18 (ప్రజాజ్యోతి): జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం పరకాల మండలం అలియాబాద్ గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సనత్ కుమార్ పటేల్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరకాల ఏడీ డాక్టర్ వెంకటేశం మాట్లాడుతూ విజయిరాంజీ పథకం ద్వారా రైతులు పశువుల పాకల నిర్మాణంతో పాటు పచ్చిగడ్డి సాగు చేసుకోవచ్చని తెలిపారు. పశువైద్యాధికారి డాక్టర్ శ్రీరాం మాట్లాడుతూ రైతులు గోపాలమిత్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువులు ఎదకు వచ్చినప్పుడు లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయించడం ద్వారా మేలుజాతి ఆడదూడల ఉత్పత్తిని పెంచుకోవచ్చన్నారు. దూడలకు నట్టల నివారణ మందులు వేయించాలని, పశుగ్రాసం సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాడి పశువుల పెంపకంతో పాల దిగుబడి పెరిగి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని పేర్కొన్నారు. శిబిరంలో 62 పశువులకు గర్భధారణ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్ వినయ్, డాక్టర్ విక్రమ్, సూపర్‌వైజర్ ప్రకాష్‌రెడ్డి, గోపాలమిత్రులు కుమార్, హన్మంతరావు, పశువైద్య సిబ్బంది లాల్‌సింగ్, రైతులు పాల్గొన్నారు.



అనుమతులు లేకుండానే అడ్డగోలుగా మెడికల్ షాప్ ల నిర్వహణ

జిల్లాలో నిబంధనల ఉల్లంఘనలపై ఉన్నతాధికారులు స్పందించాలి

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తీరుపై సమగ్ర విచారణ జరపాలి

ఫార్మసిస్టుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెజగం అశోక్

దేవరుప్పుల, నవంబర్ 18(ప్రజాజ్యోతి): జనగామ జిల్లాలో అర్హత కలిగిన రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ ప్రత్యక్ష పర్యవేక్షణ లేకుండానే కొన్ని మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని ఫార్మసిస్టుల సంక్షేమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు బెజగం అశోక్ డిమాండ్ చేశారు. ఔషధాల విక్రయంలో నిబంధనల ఉల్లంఘనలు చోటుచేసుకుంటే ప్రజల ఆరోగ్య భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.



దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామానికి చెందిన అశోక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో కొన్ని మెడికల్ షాపులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కొంతమంది మెడికల్ షాపుల యజమానుల నుంచి అక్రమంగా డబ్బులు తీసుకుంటూ ఉల్లంఘనలను పట్టించుకోవడం లేదనే ఆరోపణలపైనా ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు. ఈ ఆరోపణలపై వాస్తవాలను వెలికితీసి, తప్పు చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఫార్మసిస్ట్ పాత్రను విస్మరించొద్దు..

ఫార్మసిస్ట్ అనేవారు కేవలం మెడికల్ షాపు లైసెన్స్‌కు పరిమితమైన వ్యక్తి కాదని, రోగులకు సరైన ఔషధాలు అందించడం, మందుల వినియోగంపై తగిన సూచనలు ఇవ్వడం వంటి కీలక బాధ్యతలు నిర్వహించే ఆరోగ్య నిపుణులని అశోక్ పేర్కొన్నారు. అర్హత కలిగిన రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ వాస్తవంగా విధుల్లో ఉన్నారా లేదా అన్నది అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఫార్మసిస్టుల రిజిస్ట్రేషన్ వివరాలను దుర్వినియోగం చేస్తూ నిబంధనలను ఉల్లంఘించే విధానాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు.

సంఘం ప్రధాన డిమాండ్లు ఇవే..

జనగామ జిల్లాలోని అన్ని మెడికల్ షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, రిజిస్టర్డ్ ఫార్మసిస్టులు వాస్తవంగా విధులు నిర్వహిస్తున్నారా లేదా నిర్ధారించాలని అశోక్ డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మెడికల్ షాపులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, సంబంధిత డ్రగ్ ఇన్‌స్పెక్టర్ విధుల నిర్వహణపై వస్తున్న ఆరోపణలపై స్వతంత్ర విచారణ చేపట్టాలని కోరారు. అక్రమ వసూళ్లు జరిగినట్లు ఆధారాలతో నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య భద్రతను పరిరక్షించడం, ఫార్మసిస్ట్ వృత్తి గౌరవాన్ని కాపాడటం తమ సంఘం ప్రధాన లక్ష్యమని బెజగం అశోక్ తెలిపారు. ఔషధాల విక్రయంలో పారదర్శకత, చట్టబద్ధతను నిర్ధారించేందుకు ఉన్నతాధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని, ఈ సమస్య పరిష్కారమయ్యే వరకు ఫార్మసిస్టుల సంక్షేమ సంఘం తన పోరాటాన్ని కొనసాగిస్తుందని వెల్లడించారు.

టీబీ రోగులకు నిక్షయ్ పోషణ కిట్ల పంపిణీ

క్షయ వ్యాధి రహిత సమాజమే లక్ష్యం
ప్రతి ఒక్కరూ టీబీ రోగులను దత్తత తీసుకోవాలి
డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 18, (ప్రజాజ్యోతి): క్షయ వ్యాధి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి



ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో 15 మంది టీబీ బాధితులకు నిక్షయ్ పోషణ కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ.. టీబీ బాధితులు వైద్యుల సూచనల మేరకు నిర్దిత సమయంలో క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. మందులతో పాటు పోషక విలువలున్న సమతుల్య ఆహారం తీసుకుంటే వ్యాధి నుంచి త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ కనీసం ఒక టీబీ రోగిని ఆరు నెలల పాటు దత్తత తీసుకొని, వారికి పోషకాహార సహాయం అందించడంతో పాటు మానసిక ధైర్యాన్ని కల్పించాలని కోరారు. అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ మల్లేశం టీబీ రోగుల సంక్షేమం కోసం 10 నిక్షయ్ పోషణ కిట్లను అందించేందుకు ముందుకు రావడాన్ని డీఎంహెచ్ఓ అభినందించారు.ఈ కార్యక్రమంలో టి-సాక్స్ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఇందిరా, అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ మధన్ మోహన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ, ఇన్‌ఛార్జి జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి కృష్ణారావు, ఏఓ రాజేష్ కుమార్ గౌడ్, ఎంజీఎం ఏఆర్‌టీ నోడల్ అధికారి డాక్టర్ సూర్యప్రకాష్, మాస్ మీడియా అధికారి ప్రసాద్, గణాంక అధికారి విజయలక్ష్మి , డీహెచ్ఈఓ సందెల శ్రీనివాస్, జిల్లా టీబీ కోఆర్డినేటర్ కిరణ్, నగేష్, సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూముల రీ సర్వే.

రీ సర్వే ప్రక్రియలో రైతులు సహకరించాలి
హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రవి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి): భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడంతో పాటు భూముల వివరాల్లో పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం భూముల రీ సర్వే ప్రక్రియను చేపట్టిందని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. ఎల్కతుర్తి మండలం పెంచికలపేట గ్రామంలో భూముల రీ



సర్వే ప్రక్రియపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. భూముల రీ సర్వే ద్వారా పట్టాదారుల వివరాలు, భూముల విస్తీర్ణం, హద్దులు తదితర అంశాలను స్పష్టంగా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. దీనివల్ల భవిష్యత్తులో భూ వివాదాలు, సమస్యలు తలెత్తకుండా నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. రీ సర్వే ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో స్థానిక రైతుల భాగస్వామ్యం, సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామంలో చేపట్టనున్న రీ సర్వేకు రైతులు, భూ యజమానులు, స్థానిక ప్రజలు సర్వే బృందాలకు అవసరమైన సమాచారం అందిస్తూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముప్పు శైలజ, నాయబ్ తహసీల్దార్ రమేష్, దీఐ సారంగపాణి, సర్వేయర్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ భరత్ చంద్ర, జీపీవో సందీప్, ఉపసర్పంచ్ అశోక్, సర్వేయర్లు, వివిధ శాఖల అధికారులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు

దామెర, నవంబర్ 18, (ప్రజాజ్యోతి): ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం జిల్లాలోని ఊరుకొండ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, పుల్కుర్తి సబ్ సెంటర్, దామెర గ్రామీణ కుటుంబ సంక్షేమ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో నిర్వహిస్తున్న సాధారణ టీకాల కార్యక్రమాలను పరిశీలించారు.



టీకాల కార్యక్రమాలకు సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులను తనిఖీ చేశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను వెబ్‌సైట్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, వైద్య సేవల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఊరుకొండకు చెందిన వీరబాబు భార్య కీసరి చందన సెప్టెంబర్ 29న ప్రభుత్వ వైద్య సంస్థలో 2.75 కిలోల బరువున్న మగ శిశువుకు సాధారణ ప్రసవం ద్వారా జన్మనివ్వడాన్ని డీఎంహెచ్ఓ అభినందించారు. ఈ సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా సన్మానించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేందుకు చందనను బ్రాండ్ అంబాసిడర్‌గా గుర్తిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ వైద్య సంస్థలపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా వైద్య సిబ్బంది పనిచేయాలని, గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు సురక్షిత ప్రసవాలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని డాక్టర్ అప్పయ్య సూచించారు.

ఎమ్మెల్యే తో కుంభంతో కలిసి పెన్షన్ మంజూరి పత్రాలు అందించిన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

భువనగిరి,రూరల్ నవంబర్ 18ప్ర(జాజ్యోతి):
భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి మండలంలో మంజూరైన,చేయూత పెన్షన్,లబ్దిదారులకు మంజూరి పత్రాలనుఏకే ఫంక్షన్ హాల్ నందు తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి తో కలిసి పంపిణీ



చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో డి ఆర్ డి ఓ టి.నాగిరెడ్డి మండల ప్రత్యేక అధికారి శ్యామ్ సుందర్ పి ఏ సి ఎస్ చైర్మన్,ఫకీరు కొండల్ రెడ్డి ఎంపీడీఓ విజయలక్ష్మి ఎంపి ఓ దినకర్,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో భువనగిరి నియోజకవర్గ ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు,అవుతున్నాయని అన్నారు.అదే విధంగా నేటి నుండి ఇందిరమ్మ ఇన్షురెన్స్ కూడ ప్రారంభం అవుతుందని కుటుంబ పెద్ద చనిపోతే ప్రభుత్వం ద్వారా 5లక్షల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని లబ్ధిదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

రాష్ట్రస్థాయిలోనూ సత్తా చాటాలి..

జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ సూచన

ప్రజాస్వామ్యం, ఓటు హక్కుపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్

నల్లగొండ, నవంబర్ 18 (ప్రజాజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగం, ఎన్నికల వ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియపై నిర్వహించిన మండల,





జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ చాటి బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు.బుధవారం నల్లగొండ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఎన్నికల నిర్వహణలో ఓటరు నమోదు నుంచి పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు జరిగే వివిధ దశలను వివరించారు. ఈవీఎంల పనితీరు, భద్రతా విధానాలు, ఓట్ల లెక్కింపు ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భారత ఎన్నికల విధానాన్ని పరిశీలించేందుకు ఇటీవల 18 దేశాల ప్రతినిధులు వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. విద్యార్థులు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంచుకొని బాధ్యతగల పౌరులుగా ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, డైట్ ప్రిన్సిపల్ కె. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అక్క- విద్యార్థినిలకు భరోసా

కోదాడ టౌన్,నవంబర్ 18 (ప్రజా జ్యోతి):
గౌరవనీయులైన ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ



రవీందర్ రెడ్డి సూచనలతో, కోదాడ సబ్ డివిజన్ డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కోదాడ సబ్ డివిజన్ షి టీమ్ ఎస్ ఐ మల్లేష్ విద్యార్థినుల్లో భద్రతా భావన పెంపొందించడం, మహిళల రక్షణపై "పోలీస్ అక్క" కార్యక్రమం ను తమ్మరబండ పాలెంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి విద్యాసంస్థలో విద్యార్థినులకు భరోసాగా నిలవడమే 'పోలీస్ అక్క' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా ★'పోలీస్ అక్క'★ను సంప్రదించాలని సూచించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, బాల్య వివాహాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, బ్యాంకు సమాచారం పంచుకోవద్దని విద్యార్థినులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్–112, షీ టీమ్స్, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్–1930 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

ఇట్టి కార్యక్రమం నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు , షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ రామయ్య, కానిస్టేబుళ్లు సాయి జ్యోతి, నాగేంద్ర బాబు, సౌజన్య, విద్యార్థిని విద్యార్థిలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించడమే లక్ష్యం

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

సూర్యాపేట కలెక్టరేట్
నవంబర్ 18(ప్రజా జ్యోతి):
రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రజల



భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.నవంబర్ 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ప్రారంభం కానుందని తెలిపారు.బుధవారం పథకం ప్రారంభోత్సవ ఏర్పాట్లు, దరఖాస్తుల స్వీకరణ, ప్రజలకు



అవగాహన కల్పించే అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఐడీఓసీ నుంచి ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 19న సాయంత్రం సిద్దిపేట జిల్లా నుంచి పథకాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు. అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లోనూ ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

రెండు వారాల పాటు ప్రత్యేక శిబిరాలు:
పథకం ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా రాబోయే రెండు వారాల పాటు గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక దరఖాస్తుల స్వీకరణ శిబిరాలు నిర్వహించాలని సీఎస్ ఆదేశించారు. ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తు ఫారం సేకరించడంతో పాటు బీమా పొందే వ్యక్తి, నామినీ వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని స్పష్టం చేశారు. గ్రామ, వార్డు స్థాయి అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకొని ఎవరూ నమోదు ప్రక్రియలో మిగిలిపోకుండా పర్యవేక్షించాలని సూచించారు.

విస్తృతంగా ప్రచారం కల్పించాలి:
పథకం లక్ష్యం, ప్రయోజనాలు, దరఖాస్తు విధానంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సీఎస్ తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించు పథకం వివరాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని ఆదేశించారు.ప్రారంభోత్సవాలను ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో నిర్వహించాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు ప్రారంభోత్సవ ఏర్పాట్లు, దరఖాస్తుల సేకరణ, ప్రచార కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా కృషి చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డీఆర్వో ప్రేమ్ రాజ్, డీఆర్డీవో సన్యాసయ్య, జడ్పీ సీఈవో శిరీష, ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్, డీఎస్ఓ మోహన్ బాబు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

భువనగిరి నియోజక వర్గంలో 1,894 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరు

లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,నవంబర్ 18(ప్రజాజ్యోతి):
భువనగిరి పట్టణంలోని ఏకే ప్యాలెస్‌లో,నిర్వహించిన కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యేకుంభం అనిల్ కుమార్ రెడ్డిపాల్గొని, భువనగిరి మండలం, మున్సిపాలిటీ పరిధిలో



నూతనంగా చేయూత పింఛన్లు,మంజూరైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు.భువనగిరి మండలంలో 1,044 మందికి,భువనగిరి మున్సిపాలిటీలో 850 మందికి కలిపి మొత్తం 1,894 మందికి నూతన పింఛన్లు మంజూర య్యాయి.ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాం క్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజల సంక్షేమాన్ని విస్మరిం చిందని,అర్హులైన అనేకమంది పింఛన్ల కోసం ఎదురుచూసే పరిస్థితి కల్పించిందని విమర్శిం చారు.ప్రజల సమస్యలను పట్టించుకోకుండా పాలన సాగించిన గత ప్రభుత్వా



నికి,ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ ఫలాలను అందిస్తున్న ప్రస్తుత ప్రజా ప్రభుత్వానికి ఎంతో వ్యత్యాసం ఉందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. వృద్ధులు,వితంతువులు, దివ్యాంగులు, నిరుపేదలకు చేయూత పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ సామాజిక బాధ్యతగా భావిస్తోందన్నారు. గతంలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ పింఛన్ల కోసం ఎదురుచూసిన అర్హులకు నేడు మంజూరు ప్రొసీడింగ్స్ అందడం ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధిని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. భువనగిరి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా తన వంతు బాధ్యతగా పనిచేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం చేసారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి –రవికు మార్,జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తి,మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పోతంశెట్టి మంజుల–వెంకటేశ్వర్లు, తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి భువనగిరి, చందుపట్ల పి ఏ సి ఎస్ చైర్మన్లు పక్కిర్ కొండల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు జాబితా రూపకల్పన పకడ్బందీగా చేపట్టాలి

ఫారం–18 దరఖాస్తులను బల్క్‌గా స్వీకరించొద్దు

ఎన్నికల సంఘం కార్యదర్శి సుమన్ కుమార్ దాస్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 18(ప్రజా జ్యోతి):
పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గాల ఓటరు జాబితా నూతన రూపకల్పన ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకా లకు అనుగుణంగా పారదర్శకంగా,పకడ్బందీగా నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం

కార్యదర్శి సుమన్ కుమార్ దాస్ అధికారులను ఆదేశించారు.ఫారం–18 దరఖాస్తులను బల్క్‌గా స్వీకరించ కుండా,ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలిం చాలని స్పష్టం చేశారు.బుధవారం న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్, వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవ ర్గాల ఓటరు జాబితాల నూతన రూపకల్పన (డి–నోవో) ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు.సూర్యాపేట జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఓటరు నమోదు,దరఖాస్తుల పరిశీలన,అర్హులైన పట్టభద్రులను ఓటరు జాబితాలో చేర్చే ప్రక్రియపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఫారం–18 దరఖాస్తులను సామూహికంగా స్వీకరించరాదని,ప్రతి దరఖాస్తుదారుడి అర్హతను వ్యక్తిగతంగా పరిశీలించాలని సూచించారు.దరఖాస్తులకు జతచేసిన ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు.అర్హులైన పట్టభద్రులందరికీ ఓటరు జాబితాలో చోటు కల్పించడంతో పాటు అనర్హుల పేర్లు నమోదుకాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఓటరు జాబితా రూపకల్ప నలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్,డీఆర్వో ప్రేమ్ రాజ్,కోదాడ,హుజూర్‌నగర్ ఆర్డీవోలు సూర్యనారాయణ, శ్రీనివాసులు,ఎన్నికల విభాగం అధికారులు రాజేంద్రరెడ్డి, భరత్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.



కోదాడ సంక్షేమ అధికారిణి వంగపల్లి పద్మకు అరుదైన గౌరవం

యువత మేలుకో,వెతుక్కో నీ భవిత కవిత్వానికి సన్మానం

వంగపల్లి పద్మను అభినందించిన సాహితీ ప్రముఖులు

కోదాడ టౌన్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి):
సాహితీ రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన కోదాడ ప్రభుత్వ గిరిజన బాలికల



కళాశాల వసతి గృహ సంక్షేమ అధికారిణి వంగపల్లి పద్మకు జాతీయ స్థాయిలో అరుదైన సత్కారం లభించింది. విజయనగరం జిల్లా కేంద్రంలోని గురజాడ పాఠశాల ఆడిటోరియంలో శ్రీశ్రీ కళావేదిక, తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో ఆమె పాల్గొన్నారు. "యువత మేలుకో,వెతుక్కో నీ భవిత అనే శీర్షికతో ఆమె రాసిన కవిత్వానికి ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంగా కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ కుమార్, జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ ఈశ్వరి భూషణం, డాక్టర్ టి. పార్థసారథి, డాక్టర్ రవ్వార్ గోవిందరావు, ఎన్. గురుప్రసాద్, గొర్లె సీతారాములు కలిసి పద్మను శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్

పేదలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్న న్యాయ సేవాధికార సంస్థ

కోదాడ ఆర్డీవో కార్యాలయంలో న్యాయ అవగాహన సదస్సు

కోదాడ టౌన్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి):
జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా బుధవారం కోదాడ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్ ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు న్యాయ సేవలు, వివిధ చట్టాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి కె. సురేష్ మాట్లాడుతూ సమాజంలోని



ప్రతి ఒక్కరూ క్రిమినల్, సివిల్ మరియు రెవెన్యూ చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆర్థిక స్తోమత లేని నిరుపేదలు సైతం తమ హక్కుల కోసం కోర్టును ఆశ్రయించవచ్చని, వారికి న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పూర్తిగా ఉచిత న్యాయ సలహాలు, న్యాయ సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ రెవెన్యూ చట్టాలు, కుటుంబ చట్టాలు, భూ సమస్యల పరిష్కార మార్గాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, తహసిల్దార్ సంతోష్ కుమార్, న్యాయవాదులు తమ్మినేని హనుమంతరావు, ఉయ్యాల నరసయ్య, కోదూరు వెంకటేశ్వరరావు, మంద వెంకటేశ్వర్లు, సామా నవీన్ కుమార్, దుగ్గి వెంకటేష్ రెవెన్యూ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

ఎర్రట్లలో అక్రమంగా తరలిస్తున్న ఆరు కలప ట్రాక్టర్లు పట్టివేత

● వేప, మోదుగ కలప స్వాధీనం.. సుమారు రూ.లక్ష విలువ





కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ - 18 : అటవీ సంపదను అక్రమంగా తరలిస్తున్న వారిపై అటవీ శాఖ అధికారులు కోరడా జులిపించారు. కమ్మర్‌పల్లి అటవీ శాఖ పరిధిలోని ఎర్రట్ల మండల కేంద్రం వద్ద బుధవారం ఉదయం అనుమతులు లేకుండా కలపను తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను అధికారులు పట్టుకున్నారు. అటవీ క్షేత్రాధికారి అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం నుంచి ఎర్రట్ల వైపు వస్తున్న ఆరు ట్రాక్టర్లలో అనుమతులు లేకుండా కలపను తరలిస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడిన కలపలో వేప, మోదుగ చెట్ల కలప ఉన్నట్లు అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న కలప విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని అంచనా వేశారు. ఆరు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని కమ్మర్‌పల్లి అటవీ రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు ఉప అటవీ క్షేత్రాధికారులు ఏ. శ్రీనివాస్, చంద్రశేఖర్ తెలిపారు. ఈ తనిఖీల్లో అటవీ బీట్ అధికారి పవన్ కుమార్ పాల్గొన్నారు.అటవీ సంపదను కాపాడేందుకు అక్రమ కలప రవాణాపై నిరంతరం నిఘా ఉంచామని, అనుమతులు లేకుండా కలపను తరలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు.

అటవీ భూమిలో అక్రమ మొరం
తవ్వకాలపై కేసు నమోదు: రూ.9,945 జరిమానా







ఇందల్వాయి, నవంబర్ 18,(ప్రజా జ్యోతి): అటవీ భూమిలో అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తవ్వకాలు జరిపిన వ్యక్తిపై అటవీ శాఖ అధికారులు కేసు నమోదు చేసి జరిమానా విధించారు. వివరాల్లోకి వెళితే.. ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ భట్ ఆదేశాల మేరకు, బుధవారం ఉదయం 10 గంటల సమయంలో ఇందల్వాయి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పి. ప్రభాకర్, గన్నారం బీట్ ఇన్‌ఛార్జ్ ఆఫీసర్ ఎల్. వందన కలిసి ఇందల్వాయి మండలం తిరుమలయా తండా గ్రామ పరిధిలోని గన్నారం బీట్ (కంపార్ట్‌మెంట్ నెం. 451/1) అటవీ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో తిరుమలయా తండాకు చెందిన దేగవత్ గంగారం (తండ్రి: పోయ్) అటవీ భూమిలో సుమారు 1.46 ఘన మీటర్ల మొరం (విలువ రూ.1,989) అక్రమంగా తవ్వి తరలించినట్లు అధికారులు గుర్తించారు. అటవీ భూమిలో అనధికారికంగా మొరం తవ్వడం చట్టరీత్యా నేరమని హెచ్చరిస్తూ, తెలంగాణ అటవీ చట్టం–1967 మరియు సంబంధిత నిబంధనల ప్రకారం సదరు వ్యక్తికి రూ.9,945 జరిమానా విధించారు. జిల్లా అటవీ అధికారి (డి ఎఫ్ ఓ), ఫారెస్ట్ డివిజనల్ అధికారి (ఎఫ్ డి ఓ), ఇందల్వాయి రేంజ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

అధికారుల హెచ్చరిక:

మండల పరిధిలో ఎవరైనా అక్రమంగా చెట్లను నరికినా, అటవీ భూములకు నష్టం కలిగించినా లేదా వన్యప్రాణులకు హాని తలపెట్టినా అటవీ, వన్యప్రాణి సంరక్షణ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హెచ్చరించారు. అటవీ సంపద, వన్యప్రాణుల రక్షణకు ప్రజలందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ముదిరాజ్ స్మశాన వాటిక
కొరకు 20.గుంటల ప్రభుత్వ భూమి కేటాయించాలి

కోటగిరి, నవంబర్ 18, ప్రజా జ్యోతి. కోటగిరి గ్రామ ముదిరాజ్ లు స్మశాన వాటిక కొరకు 20 గుంటల ప్రభుత్వ భూమి ఇవ్వాలని బుధవారం నాడు కోటగిరి గ్రామంలోని పోచారం కాలనీ చెందిన ముదిరాజులు ధర్నా నిర్వహించి తహసీల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దుబాస్ రాములు మాట్లాడుతూ కోటగిరి గ్రామ ముదిరాజుల కొరకు స్మశాన వాటికకు 20 గుంటల ప్రభుత్వ భూమి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా భౌతిక దేహాన్ని పూడ్చి పెట్టడానికి స్మశాన వాటిక లేకపోవడం విచారకరమైన విషయమని ఆయన తెలిపారు. తహసిల్దార్ గారు స్పందించి ప్రభుత్వ భూమి గుర్తించి ముదిరాజుల కొరకు స్మశాన వాటికకు 20 గుంటల ప్రభుత్వ భూమి కేటాయించాలని ఆయన తెలిపారు. సిపిఐ కోటగిరి మండల కార్యదర్శి ఏ విటల్ గౌడ్ ధర్నాకు సంపూర్ణ మద్దతు తెలిపి ముదిరాజులకు స్మశాన వాటిక కొరకు ప్రభుత్వ భూమి కేటాయించే వరకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కలిసి ఐక్యంగా ఉండాలని ఆయన ముదిరాజులకు సూచించారు. ఈ ధర్నా కార్యక్రమంలో నల్ల గంగాధర్, కప్ప గణేష్, పడిగే సాయిబాబా, సంఘని వినోద్, హనుమాన్లు, దుబాస్ సాయిలు, నల్ల సాయిలు, రాజు, సావిత్రి, బాలామణి తదితరులు పాల్గొన్నారు.



ఆపదలో ఉన్న కుటుంబానికి
అండగా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

● లింగాయపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం



కామారెడ్డి రూరల్, నవంబర్ 18 (ప్రజాజ్యోతి) కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం, ఆపదలో ఉన్న వారికి ధైర్యం చెప్పడం నిజమైన ప్రజాసేవకు నిదర్శనమని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. కుటుంబంలో చోటుచేసుకున్న విషాదంతో బాధలో ఉన్న వారిని స్వయంగా పరామర్శించి, వారికి భరోసా కల్పించారు.కామారెడ్డి మండలం లింగాయపల్లి గ్రామానికి చెందిన సోమిశెట్టి మల్లేశం కుటుంబంలో ఇటీవల ప్రమాదవశాత్తు సోమిశెట్టి రజిత మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి బుధవారం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలి మరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ కష్టకాలంలో అధైర్యపడవద్దని, అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబం ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ ఆపద సమయంలో అండగా నిలవడం గొప్ప నాయకత్వ లక్షణమని పలువురు బీజేపీ నాయకులు పేర్కొన్నారు. బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి, ఆర్థికంగా చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ పరామర్శ కార్యక్రమంలో లింగాయపల్లి ఉప సర్పంచ్ శిరీష భూపతి, బీజేపీ మండల అధ్యక్షుడు చందన శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి, గ్రామ అధ్యక్షుడు కల్లూరి మహిపాల్, బీజేపీ ఆరో వార్డు సభ్యుడు పెద్దపల్లి స్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

శెట్టిపల్లి సంగారెడ్డి పీఏసీఎస్‌లో
రైతులకు అందుబాటులో యూరియా



ప్రజా జ్యోతి, లింగంపేట్ నంబర్ 18 లింగంపేట్: మండలంలోని శెట్టిపల్లి సంగారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) పరిధిలోని పోల్కంపేట్ సొసైటీ గోదాంలో యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని పీఏసీఎస్ చైర్మన్ మణిగిరి నాగరాజు తెలిపారు.యూరియా అవసరమైన రైతులు ఈ నెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు ఆధార్ కార్డు, యూరియా బుకింగ్ ఐడీ నంబరుతో పోల్కంపేట్ సొసైటీ గోదాం వద్దకు వచ్చి యూరియా తీసుకోవాలని సూచించారు.అలాగే బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి ఆన్‌లైన్‌లో యూరియా బుకింగ్ ప్రారంభమైందని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో యూరియా పొందాలని ఆయన కోరారు.

మున్సిపల్ కార్మికుల మే నెల పెండింగ్ వేతనం ఇవ్వాలి

● వేతనం రాకపోవడానికి కారణం అయిన అకౌంటెంట్ పై చర్యలు తీసుకోవాలి

● సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా, వీధుల బహిష్కరించిన కార్మికులు



జహీరాబాద్, నవంబర్ 18(ప్రజా జ్యోతి న్యూస్) మున్సిపల్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మే నెల వేతనం వెంటనే ఇవ్వాలని, వేతనాలు రాకపోవడానికి కారణం అయిన అకౌంటెంట్ పై చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ ముందు ధర్నా, నిర్వహించి విధులను బహిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్స్ కు మే నెల వేతనం ఇప్పటి వరకు రాక పోవడం, ఇప్పటి వరకు అనేక సార్లు అధికారులకు విన్నవించి నా పట్టించుకోకపోవడం సరైనది కాదని తక్షణమే వేతనాలు చెల్లించాలని, వేతనాలు రాకపోవడానికి కారణం అయిన అకౌంటెంట్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ లో నిధులు లేవని ఎస్ టి ఓ ద్వారా వేసిన చెక్ ఇప్పటి వరకూ క్లియర్ కాకపోవడంతో ఆ చెక్ క్యాన్సల్ చేసి మున్సిపల్ నుండే ఇస్తామని అధికారులు చాలా సార్లు చెప్పినా ఇప్పటి వరకూ అలా చేయకపోవడంతో వేతనం రావడం లేదు. ఇందుకు మున్సిపల్ అకౌంటెంట్ కారణమని అకౌంట్ పై చర్యలు తీసుకోవాలని, వెంటనే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే అందోళన చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ (సిఐటియు) నాయకులు సంజీవ్, యశోదమ్మ, మోహన్, సిద్దమ్మ, కాంతమ్మ, పాండు, తుకారాం ,చంటి, అంబదాస్ తది తరులున్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతకు ప్రోత్సాహం

● వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన లయన్స్ క్లబ్ సభ్యులు



వట్పల్లి, నవంబర్ 18, (ప్రజాజ్యోతి): బాలల్లో సృజనాత్మకతను, రచనా నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వట్పల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్పీహెచ్ఎస్ వాట్పల్లి పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ఈ పోటీల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన భార్గవి మొదటి బహుమతి, ముస్కాన్ రెండో బహుమతి సాధించారు. విజేతలకు లయన్స్ క్లబ్ సభ్యులు మెమెంటోలను అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

ఎనిమిది గంటల్లోనే ట్రాక్టర్ చోరీ కేసు ఛేదించిన పోలీసులు

● చోరీకి గురైన ట్రాక్టర్ స్వాధీనం ● నిందితుడి అరెస్ట్, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు



రాయికోడ్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి): ట్రాక్టర్ చోరీ కేసును స్థానిక పోలీసులు కేవలం ఎనిమిది గంటల్లోనే ఛేదించారు. చోరీకి గురైన ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటు, నేరానికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళితే.. రాయికోడ్ గ్రామానికి చెందిన హల్వెర్తె చంద్రశేఖర్ తండ్రి శివప్పకు చెందిన మహీంద్రా యువ 575 మోడల్ ఎరుపు రంగు ట్రాక్టర్ (నంబర్ యూ17 4674)ను నవంబర్ 16వ తేదీ రాత్రి ఇంటి ముందు పార్కింగ్ చేశారు. అయితే గుర్తుతెలియని వ్యక్తులు ఆ ట్రాక్టర్‌ను అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నవంబర్ 17న రాయికోడ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ట్రాక్టర్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు నవంబర్ 17వ తేదీ రాత్రి సుమారు 11:30 గంటలకు మెదక్ జిల్లా టేక్మాల్ మండలం నారాయణరావుపేట సమీపంలోని తండా వద్ద చోరీకి గురైన ట్రాక్టర్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.ఈ చోరీకి పాల్పడిన మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తీరత్ ఠాకూర్ (తండ్రి సైనీ ఠాకూర్)ను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.చోరీ జరిగినట్లు ఫిర్యాదు అందిన అనంతరం వేగంగా స్పందించి, ఎనిమిది గంటల్లోపే కేసును ఛేదించి ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందితుడిని పట్టుకున్న పోలీసు సిబ్బందిని స్టేషన్ హౌస్ ఆఫీసర్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ చైతన్య కిరణ్ మాట్లాడుతూ.. ప్రజలు తమ వాహనాలను పార్కింగ్ చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

మొగుడంపల్లి మండల లబ్ధిదారులకు చేయూత పింఛన్ల పత్రాలను పంపిణీ

● మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ చంద్రశేఖర్







జహీరాబాద్, నవంబర్ 18(ప్రజా జ్యోతి న్యూస్) మొగుడంపల్లి మండల కేంద్రంలోని అజాన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మొగుడంపల్లి మండలానికి మంజూరైన నూతన చేయూత పెన్షన్ పత్రాలను లిమాజీ మంత్రివర్యులు డా॥ఎ.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని,అర్హులైన లబ్ధిదారులకు 'చేయూత' పింఛన్ల పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా॥ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎనుముల. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా విప్లవాత్మక చర్యలు తీసుకుంటున్నారని కొనియాడారు. అందులో భాగంగానే చేయూత పింఛన్ల వంటి అన్ని సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకునేరుగా అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, సీడీసీ చైర్మన్ ముబీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ, మండల అధ్యక్షులు పవన్ రాథోడ్, మాజీ మండల అధ్యక్షులు మాక్సూద్ అహ్మద్, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు కండే.నర్సింలు, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, మండల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చిన్న ఘనపూర్‌లో ముగ్గురికి

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

● లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేసిన సర్పంచ్ మధుసూదన్ రెడ్డి



కొల్చారం, నవంబర్18 (ప్రజా జ్యోతి) పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను బుధవారం పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింలు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మాజీ ఎంపీటీసీ వడ్ల లక్ష్మీపతి పాల్గొని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపికైన కుంటి సప్న, నున్సావత్ సాలి, చాకలి కృష్ణలకు సర్పంచ్, ఉపసర్పంచ్ చేతుల మీదుగా మంజూరు పత్రాలను అందించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సొంతింటి నిర్మాణాన్ని చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు ఎంతో ముఖ్యమని, సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా గ్రామపంచాయతీ పాలకవర్గం కృషి చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తమకు అవకాశం కల్పించి మంజూరు పత్రాలు అందజేయడంపై లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా నేషనల్ యూత్ గేమ్స్ - 2026

● లోగో, మస్కట్ గోడ పత్రికలను ఆవిష్కరించిన కలెక్టర్ ప్రతిమసింగ్



నవంబర్18 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : రాష్ట్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జరుగనున్న 8వ ఎడిషన్ ఖేలో ఇండియా నేషనల్ యూత్ గేమ్స్ – 2026 లోగో, మస్కట్ గోడ పత్రికలను అడిషనల్ కలెక్టర్ నగేష్ తో కలిసి బుధవారం రోజున కలెక్టర్ ప్రతిమాసింగ్ కలెక్టరేట్ వీడియో సమావేశ హాలులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..డిసెంబర్ 11 నుండి 22 వరకు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ తో పాటు వరంగల్, నిజామాబాదు, ఖమ్మం, మహబూబ్నగర్, కరీంనగర్ పట్టణాలలో జాతీయ యువజన క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మన రాష్ట్రం లో నిర్వహిస్తున్న జాతీయ క్రీడలకు జిల్లాలోని యువత, క్రీడాకారులకు అవగాహన కల్పించడానికి, విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. క్రీడలకు సంబందించిన లోగో మరియు మస్కట్ లను జిల్లాలోని క్రీడా ప్రాంగణాలు, బస్సు స్టాండ్స్ వద్ద, రైల్వే స్టేషన్ తో పాటు ప్రధాన కూడళ్ళలో కటౌట్లు, బ్యానర్లు, పోస్టర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రమేష్ గంగాల, ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని నీలిమ, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి సురేష్, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్రరాజు, అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ రంగాచారి , ఈడియం సందీప్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మల్లన్న భక్తులకు మహా సౌకర్యం

● కొమురవెల్లిలో రూ. 26.35 కోట్ల అభివృద్ధి పనులకు నేడు శ్రీకారం

● నూతన క్యూ కాంప్లెక్స్, 50 గదుల ధర్మశాల భవనాలను ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి



కొమురవెల్లి, నవంబర్ 18 (ప్రజా జ్యోతి):- ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన అభివృద్ధి పనులను నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సుమారు రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన క్యూ కాంప్లెక్స్ భవనంతో పాటు, రూ.14 కోట్ల 35 లక్షల వ్యయంతో నిర్మించిన 50 గదుల ధర్మశాల భవనాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో ఈ నిర్మాణాలను చేపట్టారు. క్యూ కాంప్లెక్స్ అందుబాటులోకి రావడంతో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు క్యూలైన్లలో వేచి ఉండే సమయంలో మరింత సౌకర్యం కలగనుంది. అదేవిధంగా 50 గదుల ధర్మశాల భవనం అందుబాటులోకి రావడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు బస చేసేందుకు మెరుగైన వసతి లభించనుంది. దేవస్థాన అభివృద్ధిలో భాగంగా కోట్లాది రూపాయల నిధులతో చేపట్టిన ఈ నిర్మాణాలు కొమురవెల్లి క్షేత్రానికి మరింత శోభను తీసుకురానున్నాయి. ముఖ్యమంత్రి పర్యటన, భవనాల ప్రారంభోత్సవంతో దేవస్థాన పరిసరాల్లో సందడి నెలకొంది. ఈ అభివృద్ధి పనులు భక్తులకు ఎంతగానో ఉపయోగపడనున్నాయని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎలినోవో ప్రభావంతో ఎండిన పత్తి పంటలు

● రైతులకు ఎకరాకు రూ. 50 వేల పరిహారం ఇవ్వాలి

● సిపిఎం నేత శెట్టిపల్లి సత్తిరెడ్డి



కొమురవెల్లి, నవంబర్ 18 (ప్రజా జ్యోతి): ఎలినోవో ప్రభావంతో కొమురవెల్లి మండలంలోని పత్తి పంటలు పూర్తిగా ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని, బాధిత రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కొమురవెల్లి మండల కేంద్రంలో తేలు ఇస్తారి అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు సకాలంలో విత్తనాలు విత్తడంతో పాటు కాంప్లెక్స్ ఎరువులు వినియోగించి, అన్ని రకాల సస్యరక్షణ చర్యలు చేపట్టినప్పటికీ సరైన సమయంలో వర్షాలు కురవకపోవడంతో పత్తి పంటలు పూర్తిగా ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు తోడు ఎలినోవో ప్రభావం రైతులను తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందన్నారు. అధిక దిగుబడులు వస్తాయనే ఆశతో రైతులు పెట్టుబడులు పెట్టి సాగు చేపట్టగా, కేంద్ర ప్రభుత్వం ఎరువుల బస్తాల ధరలు పెంచడంతో సాగు ఖర్చులు మరింత భారమయ్యాయని పేర్కొన్నారు. గతంలో ఎకరాకు 10 నుంచి 15 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చేదని, ప్రస్తుతం ఎలినోవో ప్రభావంతో కనీసం ఐదు క్వింటాళ్ల దిగుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. పెట్టిన పెట్టుబడిలో సగం కూడా తిరిగి రాకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు కౌలు చెల్లించి సాగు చేస్తున్న కౌలు రైతులపై పంట నష్టాల భారం మరింత ఎక్కువగా పడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొమురవెల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు కరువు సహాయక చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని, పత్తి పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు అదనంగా మరో రూ.10 వేల పరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అత్తిని శారద, మండల కార్యదర్శి తాడూరి రవీందర్, మండల కమిటీ సభ్యులు, నాయకులు బక్కెళి బాలకిషన్, ఉల్లంపల్లి సాయిలు, మల్లం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్న ఘనపూర్‌లో 47 మందికి నూతన పింఛన్ల పంపిణీ

● అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

● సర్పంచ్ మధుసూదన్ రెడ్డి ● నూతన పింఛన్లు పొందిన మహిళల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం






కొల్చారం, నవంబర్18(ప్రజా జ్యోతి) ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని చిన్న ఘనపూర్ గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి అన్నారు. కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామంలో బుధవారం నూతనంగా మంజూరైన 47 పింఛన్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కొత్తగా పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వ్యక్తమైంది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింలు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వడ్ల



లక్ష్మీపతి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు హాజరై లబ్ధిదారులకు నూతన పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యమే పేదల రాజ్యమని, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి నెలా అందే పింఛన్‌తో వారి రోజువారీ అవసరాలకు ఆర్థికంగా కొంత అండ లభిస్తుందని తెలిపారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పాలకవర్గం కృషి చేస్తుందని వెల్లడించారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

– సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు ఘన సన్మానం


నూతనంగా పింఛన్లు పొందిన లబ్ధిదారులు గ్రామ సర్పంచ్



మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింలును శాలువాలతో ఘనంగా సన్మానించారు. తమకు పింఛన్లు మంజూరు కావడానికి సహకరించిన గ్రామ పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

– సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నూతనంగా పింఛన్లు మంజూరు కావడంతో మహిళా లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్, పాలకవర్గం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పింఛన్ల మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్



నర్సింలు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వడ్ల లక్ష్మీపతి, వార్డు సభ్యులు స్వరూప ప్రకాష్, సుమలత విజయ్, మంద దుర్గమ్మ జగన్, జింకి వినీత్, ఎరుకల యాకోబు, అశోక్, ఎరుకల అనిత బాలు, మంజుల సిద్ధి రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్, గ్రామ ప్రజలు, నూతన పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమాతో ఆర్థిక భరోసా

● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు





నవంబర్ 18 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : రాష్ట్రంలోని ప్రతి అర్హత కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా 5 లక్షల రూపాయల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పథకం క్రింద ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సంపాదించే ఒక వ్యక్తిని బీమా పరిధిలోకి తీసుకోవాలని, కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తున్నట్లయితే ఎవరిని బీమా పరిధిలోకి తీసుకోవాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని తెలిపారు. కుల, మత, ఆదాయ భేదాలు లేకుండా అర్హులైన కుటుంబాలకు పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించనున్నందున లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని తెలిపారు. నమోదు ప్రక్రియలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, వార్డుల వారీగా ప్రత్యేక సహాయక నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డుల వివరాల ఆధారంగా కుటుంబాలను గుర్తించడంతో పాటు, రేషన్ కార్డులలో పేర్లు లేని వారు, రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కూడా ప్రత్యేక దరఖాస్తు విధానం ద్వారా నమోదు అవకాశం కల్పించాలని సూచించారు. బీమా పొందే వ్యక్తి వివరాలు, ఆధార్ ఆధారిత పుట్టిన తేదీ, కుటుంబ సభ్యులు, నామినీల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకునే అవకాశం ఉన్నందున వారికి అందే వాటాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తుల నమోదు, అవసరమైన సేవలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో పథకం అమలుకు జిల్లా అదనపు కలెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పట్టణ ప్రాంతాలలో మున్సిపాలిటీల ఆధ్వర్యంలో నమోదు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని వివరించారు. పథకం విజయవంతంగా అమలు చేసేందుకు ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని, మండల స్థాయి అధికారులు, వార్డు అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన ఎస్ఓపిపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపాలిటీలకు ప్రత్యేక లాగిన్ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రతి నమోదు శిబిరంలో ఇంటర్నెట్ కనెక్షన్, ప్రింటర్, స్కానర్ వంటి అవసరమైన సాంకేతిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని గ్రామాలలో శిబిరాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, గ్రామాలలో ముందుగా నింపిన దరఖాస్తు ఫారాలను శిబిరాలలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రతి అర్హత కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించి, ఎవరూ మిగిలిపోకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ముఖ్య ప్రణాళికా అధికారి సురేష్, ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో హరీష్ రావు ఆర్థిక దోపిడి

● నేటి సీఎం సభను విజయవంతం చేయాలి

● డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్



సిద్దిపేట, నవంబర్ 18(ప్రజాజ్యోతి):- సిద్దిపేట అభివృద్ధి పేరుతో మాజీ మంత్రి హరీష్ రావు ఆర్థిక దోపిడికి పాల్పడ్డారని, కమిషన్లు వచ్చే పనులు కంప్లీట్ చేసి, కమిషన్లు రాని పనులను ఆయన గాలికి వదిలేశారని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ఆరోపించారు. బుధవారం సిద్దిపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలు మంత్రిగా ఉండి అభివృద్ధికి నిధులు తేకుండా పట్టించుకోని హరీష్ రావు నేడు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అవృద్ధిపై హైడ్రామా చేస్తున్నారన్నారన్నారు. తన అనుచరులతో సోషల్ మీడియాలో, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పది సంవత్సరాలు గత ప్రభుత్వంలో ముఖ్యమైన శాఖలకు మంత్రిగా ఉండి సిద్దిపేట అభివృద్ధిని గాలికొదిలేసి, కమిషన్లు వచ్చే పనులకు మాత్రమే చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించుకుని, సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేటలో సభ పెడుతుంటే సీఎంపై దుష్ప్రచారం చేస్తుండటం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని, ఇంకా అభివృద్ధి చేయటానికి పనులే లేవని చెప్పిన హరీష్ రావు ప్రస్తుతం అభివృద్ధి కోసం నిధులు ఇవ్వడం లేదని అనడం హాస్యాస్పదమన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు అభివృద్ధిపై ఎందుకు నిధులు కేటాయించ లేదో, పనులు పూర్తి స్థాయిలో ఎందుకు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు. సిద్దిపేట నియోజకవర్గంలో గతంలో అభివృద్ధి గరుగలేదని, హరీష్ రావుపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని గ్రహించి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నియోజక వర్గం అభివృద్ధి కోసం నిధులు ఇవ్వడం లేదని బద్నాం చేస్తున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం హరీష్ రావు ఏ ఒక్క రోజన్న సీఎం రేవంత్ రెడ్డిని కానీ ఇతర మంత్రులను కానీ కలిసి నిధులు మంజూరు చేయాలని కోరలేదన్నారు. సిద్దిపేట అభివృద్ధి చెందటం హరీష్ రావుకు ఇష్టం లేదని ఆయన వ్యవహార శైలి తెలియజేస్తుందన్నారు. గతంలో కొన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయకుండా, ప్రభుత్వ అనుమతులు ఇవ్వకుండానే, ప్రభుత్వం మంజూరు చేయకుండానే కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కమిషన్ల కోసం అడ్వాన్సుగా పనులు చేపట్టి, వాటికి నిధులు ఇవ్వడం లేదని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కోమటి చెరువు అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేసిన హరీష్ రావు శిల్పారామం ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు.

సిద్దిపేట సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మీసం నాగరాజు స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చి గురువారం జరిగే సీఎం రేవంత్ రెడ్డి జనసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసం రాజు ,ఉగ్గు కిసాన్ ,దొమ్మాట శ్రీనివాస్,తాళ్లపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు

నేడే సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ

● ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

● ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలి

● మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి



దుబ్బాక ప్రతినిధి, నవంబర్ 18, (ప్రజా జ్యోతి) :నేడే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాలను, అర్హులకు అందించేందుకు, సిద్దిపేటలో తలపెట్టిన భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి పిలుపునిచ్చారు. బుధవారం రోజున విలేకరులతో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివంగత నేత, స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని, సిద్దిపేటలో తలపెట్టనున్న భారీ బహిరంగ సభలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం , రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ చీరల పంపిణీ, మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్న నేపథ్యంలో మహిళలు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, మహిళలు, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అభిమానులు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూర్ లో ఘనంగా బాలల దినోత్సవం

పరిగి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి):
విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత నైపుణ్యాలను వెలికి తీయడానికి ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని మిట్ట కోడూరు



గ్రామ సర్పంచ్ పి మాణిక్యం తెలియజేశారు. బుధవారం నాడు ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరు లో ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ అధ్యక్షతన బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనిత రాణి మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రగతి కోసం ఉపాధ్యాయులందరూ అంకితభావంతో పనిచేస్తున్నారని తెలియజేశారు. బుధవారం పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పాఠశాలలో బాలల దినోత్సవం కార్యక్రమం లో భాగంగా స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా మండల విద్యాధికారిగా కుమారి ఎం శిరీష , ప్రధానోపాధ్యాయులుగా దీపక్ వారి పాత్రల్లో చక్కని ప్రతిభతో కనిపించారు. ఉపాధ్యాయులుగా తెలుగు, ఆంగ్లము, గణితము, పరిసరాల విజ్ఞాన శాస్త్రముల బోధనలో విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వారి వారి పాత్రల్లో లీనమై చక్కని ప్రతిభా కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ కృష్ణయ్య, వివిన్ నర్సింలు, రాజు, కవిత, ప్రీ ప్రైమరీ తరగతుల టీచర్స్ మనీలా, విజయ రాణి, గ్రామ కార్యదర్శి బాల్ కిషన్,విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బుధారపు మహిపాల్ రెడ్డి 3వ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ డ్రెస్‌ల పంపిణీ.

మోమిన్ పేట నవంబర్ 18 (ప్రజా జ్యోతి):
మోమిన్‌పేట మండల పరిధిలోని అమ్రాది ఖుర్ద్ గ్రామానికి చెందిన బుధారపు మహిపాల్ రెడ్డి 3వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం





అమ్రాదికుర్దు గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం ఉచితంగా స్పోర్ట్స్ డ్రెస్‌లను పంపిణీ చేశారు.
మహిపాల్ రెడ్డి కుమారుడు బుధారపు బుచ్చిరెడ్డి తన తండ్రి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం బుధవారం బుచ్చిరెడ్డి నీ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. తన తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనను శాలువాలకు ఘనంగా సన్మానించారు తన తండ్రి జ్ఞాపకం ఇటువంటి సేవా కార్యక్రమం చేపట్టి నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పట్లోళ్ల పురుషోత్తం రెడ్డి, ఉపసర్పంచ్ ప్రకాష్, వార్డు సభ్యులు షకీల్, బాలరాజు, మాజీ సర్పంచ్ మైబల్లి, గ్రామ పెద్దలు అంజయ్య, మల్లేశం, శేఖర్ గౌడ్, పుండరికం, ప్రేమ నందం, జగన్ మోహన్ రెడ్డి,రవి స్వామి,శేఖర్, శ్రీనివాస్ గౌడ్,మహమ్మద్ గని, ప్రకాశం పంతులు,రియాజ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల 59 వ వార్షికోత్సవం

ఉప్పల్,నవంబర్18,(ప్రజాజ్యోతి):
జె ఎస్ పి ఎస్ ప్రభుత్వ హోమియో వైద్యకళాశాల 59 వ వార్షికోత్సవ ప్రారంభ సన్నాహక కార్యక్రమాలలో భాగంగా బుధవారం జెఎస్పిఎస్ ఖేలో ఆటల పోటీల కార్యక్రమంతో ప్రారంభించడం జరిగింది పోటీలను ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ డా లింగరాజు మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యానికి మానసిక ఉల్లాసానికి మూలాలని విద్యార్థులు సంపత్సరము పొడవునా చదువుతో నిమగ్నమై ఉంటారని పది రోజుల పాటు ఈ కార్యక్రమాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమం లో హోమియోపతి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డా శ్రీనివాసరెడ్డి, డా కృష్ణమూర్తి, స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ డా దాసరి పార్థసారథి కమిటీ సభ్యులు, కళాశాల సిబ్బంది,ఆసుపత్రి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు



పెన్షన్ పత్రాల కోసం 8 గంటల నిరీక్షణ.. ఆకలితో అరటిపండ్లే ఆధారం!

వృద్ధులు,వితంతువులు,దివ్యాంగులకు కనీస భోజన సదుపాయం కరువు.. ఎమ్మెల్యే రాక కోసం గంటల తరబడి ఎదురుచూపులు!

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)
నవంబర్ 18 :
వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల



కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం లబ్ధిదారులకు తీవ్ర ఇబ్బందులను మిగిల్చింది.వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉండగా,ఆయన రాక ఆలస్యం కావడంతో వివిధ గ్రామాల నుంచి వచ్చిన లబ్ధిదారులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది.భోజనాలు లేవు.అరటిపండ్లే దిక్కు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన వృద్ధులు,వితంతువులు ,వికలాంగులు,మహిళలకు కనీసం భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేయక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఆకలితో అలమటించిన కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు సమీపంలోని సంతలో అరటిపండ్లు కొనుగోలు చేసుకొని తింటూ పెన్షన్ మంజూరు పత్రాల కోసం ఎదురుచూశారు.ప్రభుత్వ పథకం ద్వారా తమకు లబ్ధి చేకూరుతుందని ఆశతో వచ్చిన పేద ప్రజలకు కనీసం మంచినీరు,భోజనం వంటి సౌకర్యాలు కల్పించకపోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేశారు.ప్రజల సమయం.ఆరోగ్యం పట్టించుకునేది ఎవరు వయస్సు పైబడిన వృద్ధులు,నడవలేని దివ్యాంగులు,వితంతువులు గంటల తరబడి కార్యక్రమ ప్రాంగణంలో వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆకలితో నిరీక్షించడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.కార్యక్రమానికి వచ్చే లబ్ధిదారుల సంఖ్య ముందుగానే తెలిసినప్పటికి కనీస ఏర్పాట్లు చేయకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎప్పుడు మారుతుంది సమయపాలన చౌడాపూర్ మండల కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాలకు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి సమయపాలన పాటించడం లేదని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు.ప్రజాప్రతినిధులు నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజల విలువైన సమయాన్ని గుర్తించాలని,ముఖ్యంగా వృద్ధులు,దివ్యాంగులు,మహిళల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ముందస్తు ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.పెన్షన్ అనేది పేదలకు జీవనాధారం..అలాంటి పెన్షన్ పత్రాల కోసం





వచ్చిన వారిని గంటల తరబడి నిరీక్షింపజేసి,కనీసం భోజన సదుపాయం కూడా కల్పించకపోవడం బాధాకరమని పలువురు లబ్ధిదారులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ఇకపై ఇలాంటి కార్యక్రమాల్లో సమయ పాలనతో పాటు లబ్ధిదారులకు తగిన సౌకర్యాలు కల్పించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పండుగ వాతావరణంలో నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

చేయూత అంటే కేవలం పింఛన్ కాదు, పేదోళ్లకు భరోసా
సంక్షేమం నిరంతర ప్రక్రియ

శేరిలింగంపల్లి,నవంబర్ 18 (ప్రజాజ్యోతి):
చేయూత పింఛన్లతో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు,కల్లుగీత, చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా!విద్య, వైద్యం, సామాజిక భద్రతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట పిఏసి చైర్మన్ ఆరెక





పూడి గాంధీ.చందానగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళ్యాణమండపంలో జరిగిన చేయూత పింఛన్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమంలో గౌరవ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి,మియాపూర్ సర్కిల్ డీసీ శ్రీనివాస్, మాదాపూర్ సర్కిల్ డీసీ శ్రీ బాలకృష్ణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ సురేష్,తాజా మాజీ కార్పొరేట్లు మంజుల రఘునాథ్ రెడ్డి,జగదీశ్వర్ గౌడ్,సీనియర్ నాయకులు మువ్వ సత్యనారాయణ తో కలిసి కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి,మియాపూర్, మాదాపూర్ సర్కిల్ పరిధిలోని 957 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ల పథకం మంజూరి పత్రాలను అందచేసిన పిఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... సామాజిక భద్రత ప్రతి ఒక్కరి హక్కు అనే నినాదం తో ముఖ్యమంత్ర రేవంత్ రెడ్డి అభాగ్యుల పట్ల పెద్ద మనస్సుతో వారికి అండగా నిలుస్తూ చేయూత రూపంలో చేయూత నందిస్తున్న గొప్ప మహనీయుడు అని పిఏసి చైర్మన్ గాంధీ కొనియాడారు. అవ్వా, తాతలకు,అసహాయులకు అండగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల మందికి చేయూత పింఛన్లు అందిస్తున్నారు అని,అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందిస్తాం.. అండగా ఉంటాం అని పింఛన్లను మంజూరు చేయడం జరిగినది అని మంజూరి పత్రాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.చేయూత పింఛన్లు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు గౌరవప్రదమైన జీవనానికి అండగా నిలుస్తాయని , పేదల జీవితాల్లో వెలుగులు నింపుతామని,ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చూస్తామని,అన్ని విధాలుగా అండగా నిలుస్తామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్న అభివృద్ధి, సంక్షేమం ను ఎక్కడ ఆపకూడదు అనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో పింఛన్లు అందించడం జరుగుతుంది అని,మహిళ సంక్షేమానికి, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తున్నారు అని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం, పేదలకు సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం అని,అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ బూక్య విజయ నియామకం

శేరిలింగంపల్లి,నవంబర్ 18 (ప్రజాజ్యోతి):
హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ చారిత్రాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల నూతన



ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ బూక్య విజయ నియమితులయ్యారు.ఈ ప్రతిష్టాత్మక కళాశాలకు ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి బంజారా గిరిజన మహిళగా ఆమె అరుదైన ఘనత సాధించారు.ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ నూతనముగా నియమితాలైన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బూక్య విజయకు నియామక ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ... కళాశాల పరిపాలనను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. విధి నిర్వహణలో తమ పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు వైస్ ఛాన్సలర్‌కు ప్రొ.విజయ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు శాయశక్తులా కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.అనంతరం ఆర్ట్స్ కళాశాలలో జరిగిన పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ప్రస్తుత ప్రిన్సిపాల్ ప్రొ. కాశీం నుండి ప్రొ.బూక్య విజయ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు ఆర్ట్స్ కళాశాల వివిధ డిపార్ట్‌మెంట్ హెడ్స్, వైర్ పర్సన్లు ప్రొ.విజయను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఒక గిరిజన మహిళ ఈ ఉన్నత స్థానానికి చేరుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కళాశాల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ, విద్యార్థులు నూతన ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



ఓటు హక్కుపై విద్యార్థుల్లో అవగాహనకు క్విజ్, వ్యాసరచన పోటీలు

- ఉత్సాహంగా పాల్గొన్న 102 మంది విద్యార్థులు
- విజేతలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం





వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 18(ప్రజా జ్యోతి):
జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, నోడల్ అధికారి ఎం.ఏ. సత్తార్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో ఎస్ వి ఈఈ పి (ఈ ఎల్ సి ఎస్) కార్యక్రమంలో భాగంగా క్విజ్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి మొత్తం 102 మంది విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాధాన్యత, ఎన్నికల ప్రక్రియపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. జూనియర్, సెకండరీ, హయ్యర్ సెకండరీ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, ఏ సి జి ఈ, జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యకు స్పందన..

కుత్బుల్లాపూర్ నవంబర్ 18(ప్రజా జ్యోతి)
దుండిగల్ సర్కిల్ పరిధిలో వైద్య ఆరోగ్య శాఖలో సిబ్బంది కొరత, కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆందోళనల కారణంగా చిన్నారులకు టీకాలు అందక తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల పత్రికా ముఖంగా ప్రభుత్వ



దృష్టికి సమస్యను తీసుకెళ్లిన విషయం తెలిసిందే. ఈ కథనానికి స్పందనగా భౌరంపేట్ లో చిన్నారులకు టీకాలు అందించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.గత కొన్ని రోజులుగా పీహెచ్‌సీ కేంద్రాల్లో టీకాల కార్యక్రమం సక్రమంగా జరగకపోవడంతో చిన్నారుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను ప్రజల పక్షాన వెలుగులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.
అయితే, టీకాల పంపిణీ ఒక్కరోజుకే పరిమితం కాకుండా దుండిగల్ సర్కిల్ పరిధిలోని అన్ని పీహెచ్‌సీలలో నిరంతరాయంగా కొనసాగించాలని, వైద్య ఆరోగ్య శాఖలో నెలకొన్న సిబ్బంది కొరతను పరిష్కరించాలని కోరారు. ఈ నెల 22న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా అవసరమైన సిబ్బందిని ముందుగానే సమకూర్చాలని నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోరారు.

మాట ఇచ్చాం.. అమలు చేస్తున్నాం

మండలంలో 511 మందికి చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ..
గత పాలకులకు భిన్నంగా పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందిస్తాం
ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొడిమ్యాల, నవంబరు 18 (ప్రజాజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల అమలులో అనేక మంది అర్హులకు ఆశించిన ప్రయోజనాలు అందలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడుతుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.బుధవారం మండలంలోని ఎల్ కే గార్డెన్ లో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 24 గ్రామాలకు చెందిన 511 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే మంజూరీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో పింఛన్ల కోసం ఎదురుచూసిన అర్హులకు ఇప్పుడు కొత్తగా పింఛన్లు మంజూరు చేయించడం ద్వారా వారి జీవితాల్లో భరోసా కల్పిస్తున్నామన్నారు. మండలంలో ఇంకా ఎవరైనా అర్హులు పింఛన్ల కోసం ఎదురుచూస్తుంటే వారి వివరాలను పరిశీలించి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని, ఇప్పటికే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పేదలకు సన్నబియ్యం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేదలకు అండగా నిలవడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో చొప్పదండి నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజల అవసరాలు, పేదల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.





ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నరేష్, ఎంపీడీఓ స్వరూప, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కడారి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి, పీసీసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మహిపాల్ రెడ్డి, ఏలేటి కమలాకర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

అంకుర్ యారానా సన్నరకంతో అధిక దిగుబడులు

రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన

బుగ్గారం నవంబర్ 18(ప్రజాజ్యోతి): అంకుర్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో బుగ్గారం మండలంలో రైతులకు అంకుర్ యారానా సన్నరకం విత్తనాలపై క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మసర్తి రాజిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు



చేసిన ఈ కార్యక్రమంలో సన్నరకం సాగు విధానం, పంట యాజమాన్య పద్ధతులు, అధిక దిగుబడులు సాధించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ అంకుర్ యారానా సన్నరకం సాగు ద్వారా రైతులు మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉందని తెలిపారు. పంటను ఆశించే వివిధ రకాల తెగుళ్లు, చీడపీడలను సమర్థవంతంగా తట్టుకునే లక్షణాలు ఈ రకానికి ఉన్నాయని వివరించారు. విత్తన ఎంపిక నుంచి పంట కోత వరకు సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా పెట్టుబడికి తగిన ప్రతిఫలం పొందవచ్చని సూచించారు. అలాగే రైతులు తమ పొలాల్లో ఎదురయ్యే సమస్యలను గుర్తించి, వ్యవసాయ నిపుణుల సూచనల మేరకు ఎరువులు, నీటి యాజమాన్యం, చీడపీడల నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పంట ఎదుగుదల దశలను బట్టి తగిన సలహాలు, సూచనలు పాటిస్తే నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఏరియా సేల్స్ మేనేజర్ తిరుపతిరెడ్డి, అగ్రోస్ డీలర్ ప్రవీణ్ కుమార్, ఫీల్డ్ సిబ్బంది హరికృష్ణరెడ్డి, రవితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

సహకార సంఘం ఏర్పాటుతో రైతుల చిరకాల స్వప్నం సాకారం

సీఎం, మంత్రి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం

బుగ్గారం, నవంబర్ 18 (ప్రజాజ్యోతి):
బుగ్గారం మండలానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంజూరు కావడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్ మాట్లాడుతూ.. బుగ్గారం మండల రైతుల చిరకాల కోరిక అయిన సొంత ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు మండల రైతులు, కాంగ్రెస్ నాయకుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహకార సంఘం ఏర్పాటుతో రైతులకు వ్యవసాయ సంబంధిత సేవలు మరింత చేరువ కానున్నాయని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, భవిష్యత్తులోనూ రైతులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, శేకల్ల సర్పంచ్ పర్స రమేష్, ఉప సర్పంచులు జంగ లావణ్య శ్రీనివాస్, నార్ల బుచ్చయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కోడిమ్యాల రాజన్న, నక్క గంగాధర్, మండల నాయకులు రెంటం శ్రీధర్, నంది తిరుపతి, బండారి మహేష్, దాసరి పోసన్న, కేలేటి పోసరాజు, గడ్డం నారాయణతో పాటు పలువురు రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వరి కొయ్యల దహనంపై వ్యవసాయ అధికారుల కొరడా

పంట వ్యర్థాలు కాల్చొద్దు.. పర్యావరణాన్ని కాపాడండి: ఏ.ఓ యోగిత

కథలాపూర్, నవంబర్ 18(ప్రజాజ్యోతి):
పంట కోతల అనంతరం వరి కొయ్యలను పొలాల్లో కాల్చితే జరిమానాలు విధిస్తామని ఏ.ఓ యోగిత రైతులను హెచ్చరించారు. మండలంలోని గంభీరావ్, దుంపేట గ్రామాల్లో



వరి కొయ్యలను కాల్చిన రైతులకు జరిమానాలు విధించడంతో పాటు, పంట అవశేషాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలపై బుధవారం అవగాహన కల్పించారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు భూమిలోని సారవంతమైన పోషకాలు నశిస్తాయని వివరించారు. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో వాటిని ఎరువులుగా వినియోగించుకోవాలని సూచించారు. ఇకపై ఎవరైనా వరి కొయ్యలను కాల్చినట్లు గుర్తిస్తే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు, జరిమానాలు విధిస్తామని ఏ.ఓ యోగిత స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏ.ఈ.ఓలు సుష్మాశ్రీ, మౌనిక, రైతులు ఉన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న పీసీసీ సభ్యులు శైలేందర్ రెడ్డి

ఎండపల్లి, నవంబర్ 13,ప్రజా జ్యోతి :
మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన బెంబడి నరేందర్ వివాహ వేడుకలో పిసిసి కార్యవర్గ సభ్యులు ,జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తాటిపర్తి శైలేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తనుగుల విజయ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మన్నె జితేందర్, నంది చిరంజీవి, సలాది రూపేష్, గుమ్మడి శ్రీహరి, చందు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి అర్హ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి మిడిదొడ్డి భాను కుమార్

ముస్తాబాద్: నవంబర్ 18(ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రతి అర్హ కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి మిడిదొడ్డి భాను కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ నెల 19వ తేదీ నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రజలు ముందుగానే అవసరమైన వివరాలు, పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రతి రేషన్ కార్డు కలిగిన కుటుంబంలో కుటుంబ పెద్దగా ఉన్న వ్యక్తి లేదా కుటుంబం తరఫున బీమా కోసం ఎంపిక చేసుకున్న వ్యక్తి వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియలో భాగంగా రేషన్ కార్డు, ఆధార్ కార్డు, నామినీ వివరాలు తదితర అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకుని సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయంలో లేదా ప్రభుత్వం సూచించిన కేంద్రాల్లో వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తికి అనుకోని ప్రమాదం జరిగినా, మరణం సంభవించినా ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా భరోసా కల్పించేందుకు ఈ పథకం దోహదపడుతుందని భాను కుమార్ పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరమని అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో ఈ పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి అర్హ కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, అవసరమైన పత్రాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. అర్హత ఉన్న ఏ ఒక్క కుటుంబం కూడా ప్రభుత్వ పథకం ప్రయోజనాన్ని కోల్పోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మిడిదొడ్డి భాను కుమార్ విజ్ఞప్తి చేశారు.



ఇటిక్యాలలో 63 మందికి ఉచిత షుగర్, బీపీ పరీక్షలు

రాయికల్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి)
లయన్స్ క్లబ్ రాయికల్ ఆధ్వర్యంలో ఇటిక్యాల గ్రామంలో నిర్వహించిన ఉచిత మధుమేహం, రక్తపోటు (షుగర్, బీపీ) పరీక్షల శిబిరానికి విశేష స్పందన లభించింది.



ఈ శిబిరంలో మొత్తం 63 మందికి ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించగా, 8 మందికి వ్యాధి నిర్ధారణ కావడంతో తగిన వైద్య సూచనలు అందించారు.ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, ఆర్ఎంపీ డాక్టర్ లయన్ మందలోజి శ్రీను ప్రజలకు ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా షుగర్, బీపీ పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, సెక్రటరీ కనపర్తి శ్రీనివాస్, సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ మర్రిపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, వీడీసీ అధ్యక్షులు వెల్మల ప్రతాపరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు కొమ్ముల ఆది రెడ్డి, బి. అంజిరెడ్డి, సామర్ల సత్యనారాయణ, సంకోజి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో చలి తీవ్రత..

13 డిగ్రీలకు పడిపోయిన కనిష్ట ఉష్ణోగ్రతలు!
చిన్నారులు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలి..
వెచ్చని దుస్తులు ధరించాలని వైద్యుల సూచన

కోనరావుపేట, నవంబర్.18(ప్రజాజ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లాలో చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుతూ ప్రస్తుతం 13 డిగ్రీలకు పడిపోవడంతో ప్రజలు చలితో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం వేళల



నుంచి తెల్లవారుజాము వరకు చలి తీవ్రత అధికంగా ఉంటుండటంతో ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు.
పగటి వేళల్లో కొద్దిసేపు ఎండ కాస్త ఉపశమనం కలిగిస్తున్నప్పటికీ, సూర్యాస్తమయం తర్వాత చలి ప్రభావం మరింత పెరుగుతోంది. రాత్రి వేళల్లో చల్లని గాలులు వీస్తుండటంతో ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. రాత్రి 8 గంటలకే ప్రధాన రహదారులు, వీధులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉదయం వేళల్లో కూడా చలి తీవ్రత తగ్గక పోవడంతో నిత్యావసర పనుల కోసం బయటకు వెళ్లేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

చిన్నారులు, వృద్ధులపై అధిక ప్రభావం:

పెరుగుతున్న చలి తీవ్రత చిన్నారులు, వృద్ధులపై ఎక్కువ ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా ఉదయం పూట పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, తెల్లవారుజామున వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు చలితో ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులు, చిన్నారులు చలిగాలుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

గీజర్లు, హీటర్లకు పెరుగుతున్న డిమాండ్:

చలి తీవ్రత పెరుగుతుండటంతో గీజర్లు, రూమ్ హీటర్లు, ఇతర వేడి పరికరాలకు డిమాండ్ పెరుగుతోంది. చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రజలు ముందస్తుగా అవసరమైన వస్తువులను కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా ఉన్ని దుస్తులు, స్వెట్టర్లు, జర్కిన్లు, మంకీ క్యాపులు, చేతి తొడుగులు, రగ్గులు కొనుగోలు చేసేందుకు దుకాణాలకు వెళ్తున్నారు.

జోరందుకున్న ఉన్ని దుస్తుల వ్యాపారం:

చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పట్టణాలు, ప్రధాన కూడళ్లు, ఫుట్‌పాత్‌లు, రహదారుల పక్కన ఉన్ని దుస్తుల విక్రయాలు జోరందుకున్నాయి. స్వెట్టర్లు, శాలువాలు, దుప్పట్లు, రగ్గులు తదితర వస్తువుల కొనుగోళ్లు పెరుగుతున్నాయి. గతంతో పోలిస్తే ఈసారి ఉన్ని దుస్తుల ధరలు కొంత పెరిగాయని కొనుగోలుదారులు చెబుతున్నారు. ధరలు పెరిగినప్పటికీ చలి నుంచి రక్షణ పొందేందుకు అవసరమైన దుస్తులను కొనుగోలు చేయక తప్పదం లేదని వారు పేర్కొంటున్నారు.

వైద్యుల సూచనలు.. జాగ్రత్తలు తప్పనిసరి:

చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఉదయం, సాయంత్రం వేళల్లో చలిగాలులకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. బయటకు వెళ్లాల్సి వస్తే స్వెట్టర్లు, శాలువాలు వంటి వెచ్చని దుస్తులు ధరించాలని, తల, చెవులు కప్పుకోవాలని సూచిస్తున్నారు. గోరువెచ్చని నీరు, వేడి పానీయాలు తీసుకోవడంతో పాటు పరిసరాలను వెచ్చగా ఉంచుకోవాలని పేర్కొంటున్నారు. జలుబు, దగ్గు, జ్వరం లేదా శ్వాస సంబంధిత ఇబ్బందులు తలెత్తితే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. మొత్తంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో పెరుగుతున్న చలి తీవ్రతతో ప్రజల దైనందిన జీవనంపై ప్రభావం పడుతోంది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



భవిష్యత్ భారత నిర్మాతలు విద్యార్థులే!

ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి,
గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం

ఎండపల్లి, నవంబర్ 18, ప్రజా జ్యోతి:
విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత ప్రవర్తన, క్రమశిక్షణ పెంపొందించేందుకు స్వయంపాలన దినోత్సవం దోహదపడుతుందని మండలంలోని గుల్లకోట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చందూరి రాజిరెడ్డి అన్నారు. బుధవారం



పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తరగతి గదులకు వెళ్లి తోటి విద్యార్థులకు ఉత్సాహంగా పాఠాలు బోధించారు. ఉపాధ్యాయుల బాధ్యతలను స్వయంగా నిర్వహిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా నాయకత్వ లక్షణాలు, సమయపాలన, బాధ్యతల నిర్వహణ, హక్కులు, విధులపై అవగాహన పెంపొందుతుందని ప్రధానోపాధ్యాయుడు పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, ప్రపంచంతో పోటీపడే భవిష్యత్ భారత నిర్మాతలుగా ఎదగాలంటే విద్యార్థులు క్రమశిక్షణ, నిజాయితీ, శాంతి, మానవతా విలువలు అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన బాల ఉపాధ్యాయులకు బహుమతులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.రమాదేవి, ఆర్.మాలతి, వి.ప్రశాంత్, ఎం.నరేష్‌కుమార్, కే.కృష్ణారెడ్డి, పూర్వ ప్రాథమిక విద్యా శిక్షకురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ధర్మారం, నవంబర్ 18(ప్రజా జ్యోతి న్యూస్):
ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ భూక్య సంగీత ఆంజనేయులుతో కలిసి సెర్ప్ ఏపీఎం నర్సమ్మ ప్రారంభించారు ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో



ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు.అనంతరం సెర్ప్ ఏపీఎం నర్సమ్మ మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చే ముందు నిబంధనల ప్రకారం ఆరబెట్టి, శుభ్రపరిచి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం విక్రయిస్తే రైతులకు మద్దతు ధర లభిస్తుందని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ధర్మారం మండల అధ్యక్షుడు లావుడ్య రూప్లా నాయక్, ఉప సర్పంచ్ సామల నాగభూషణం, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గేటు కారేపల్లి శివాలయంకు నీటి సౌకర్యం కల్పించిన దాతలు



కారేపల్లి, నవంబర్ 18, ప్రజాజ్యోతి : సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయకు వచ్చే భక్తులకు నీటి సౌకర్యం కొరకు ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ కు నీటి సమస్య గురించి భక్తులు గ్రామస్తులు వివరించగా ఆనాడు తక్షణమే స్పందించి బోర్ వేయించారు. కానీ అట్టి బోరుకి మోటారు సౌకర్యం లేక దేవాలయమునకు నీటి సమస్యలు ఎదురవుతున్నాయి, ఈ సమస్యలను గమనించిన గేట్ కారేపల్లికి చెందిన భక్తులు క్రీస్తు శేషులు గుజ్జర్లపూడి పద్మ, మండేపూడి నరసయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు బుధవారం సుమారు లక్ష రూపాయలు విలువ చేసే బోరు మోటారు, నీళ్ల ట్యాంకు నిర్మాణం చేపడతామని ఈవో కె వేణుగోపాలచార్యులకు తెలిపారు. ఈరోజు ఆలయ ఈవో కే. వేణుగోపాలచార్యులకు బోరు మోటర్ అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ మర్యాదలతో శాలువాలతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూసం ఎల్లయ్య, పరస సనత్ కుమార్, సాయిని తిరుపతయ్య, జక్కుల కుమార్, చెరుకూరి వెంకటేశ్వర్లు, తోటకూరి మోహన్ రావు, నూకల నగేష్, ఆలయ పూజారి బాసుమంచి వాసుదేవ శర్మ, ఆలయ సిబ్బంది కృష్ణ, బాబురావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ: కౌన్సిలర్ దోర్నాల శిరీష



మధిర ప్రజా జ్యోతి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర గౌరవ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహకారంతో ఒకటో వార్డు జిలుగుమాడు లో బుధవారం ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు చేయించి అట్టి మంజూరు పత్రాలను కౌన్సిలర్ శిరీష వెంకట రవి కాంగ్రెస్ పార్టీ 1వార్డ్ నాయకులతో కలిసి అర్హులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దోర్నాల నాగమురళి కాంగ్రెస్ పార్టీ నాయకులు దోర్నాల మణిబాబు,కొత్తపల్లి రాంబాబు, దోర్నాల కుటుంబరావు, కోట శ్రీను, దోర్నాల సంతోష్, వేల్పుల కృష్ణ, పాపకంటి రమేష్, దోర్నాల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందు భవిష్యత్తును కాపాడుతాం

- రాష్ట్ర ప్రభుత్వం, ఐఎన్టీయూసీ యూనియన్ నిరంతరం కృషి
- కార్మికుల సంక్షేమం, ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



ఇల్లందు, నవంబర్ 18 (ప్రజా జ్యోతి) ఇల్లందు ఏరియా భవిష్యత్తును కాపాడటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం, ఐఎన్టీయూసీ యూనియన్ నిరంతరం కృషి చేస్తున్నాయని ఐఎన్టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ పేర్కొన్నారు. బుధవారం ఇల్లందు ఏరియాలోని పలు విభాగాల్లో ఏర్పాటు చేసిన గెట్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థతో పాటు ఇల్లందు ప్రాంత అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు ఐఎన్టీయూసీ, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఇల్లందు ప్రాంతానికి సింగరేణి ఎంతో కీలకమని, ఈ ప్రాంత అభివృద్ధి, భవిష్యత్తు తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇల్లందు ప్రాంత ప్రయోజనాలకు విఘాతం కలగకుండా, అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు ప్రభుత్వం, కార్మిక సంఘాలు సమన్వయంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇల్లందు ఏరియా భవిష్యత్తు పెరిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఐఎన్టీయూసీ యూనియన్ ఎంతో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు స్పష్టం చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉండి సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, హక్కుల పరిరక్షణ వంటి అంశాల్లో ఐఎన్టీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఇల్లందు ప్రాంతంలో ఉపాధి అవకాశాలు, సింగరేణి కార్యకలాపాలు, స్థానిక అభివృద్ధి అంశాలకు ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని, ఇల్లందు భవిష్యత్తును కాపాడేందుకు ప్రభుత్వం, ఐఎన్టీయూసీ యూనియన్ నిరంతరం కృషి చేస్తాయని పేర్కొన్నారు. ఈ ఏడాది డిసెంబర్ లోనే ఇల్లందు ఏరియాలో పూసపల్లి ఓసి ప్రాజెక్టు ప్రారంభించడం జరుగుతుందని, దానికోసం కాంగ్రెస్ ప్రభుత్వం, ఐఎన్టియుసి కృషి ఎంతో ఉందన్నారు. ఇతర కార్మిక సంఘాలు తమ వల్లే ఇల్లందు ఏరియాకు పూసపల్లి ఓసి త్వరితగతిన ప్రారంభించడం జరుగుతుందని, ఇతర కార్మిక సంఘాలు తామే చేశామని ప్రగల్భాలు పలకడం సరికాదని, నల్ల బ్యాడ్జీలు ధరిస్తే ఏరియా భవిష్యత్తు కోసం పోరాడినట్లు కాదని హితవు పలికారు. ఇల్లందు ఏరియా కనుమరుగు కావాలని కొన్ని కార్మిక సంఘాలు కుట్రలు పన్నుతున్నాయని, వాటిని ప్రతిఘటించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఐఎన్టియుసి ఎంతో కృషి చేస్తుందని, ఆ విషయం కార్మిక లోకానికి తెలుసునని గుర్తు చేశారు. ఇల్లందు ఏరియాను కనుమరుగు చేయాలని కుట్రలను తిప్పికొడతామని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నేతృత్వంలో ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నేతృత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో ఇల్లందు ఏరియా కనుమరుగు కాకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి పూసపల్లి ఓసిని జాప్యం జరగకుండా ప్రారంభించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదేవిధంగా కార్మికుల సొంత ఇంటి కల త్వరలోనే నెరవేరుతుందని, ఎన్సిడబ్ల్యూ కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు, మారు పేర్లు మార్చడం, కొత్త గనులు తీయడం సాధ్యం కావాలంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం, ఐఎన్టీయూసీతోను సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షుడు జే వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, సెంట్రల్ జనరల్ సెక్రెటరీ గోచికొండ సత్యనారాయణ, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పీతాంబరావు, వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ మధు కుమార్, బ్రాంచ్ సెక్రెటరీ జమీల్, బాబురావు, నాయకులు యాదగిరి, రఘు, మొయిన్ బాషా, మహబూబ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జేవీఆర్ ఓసీ నూతన పిఓ సునీల్ వర్మకు ఘన సన్మానం

- శాలువా, పూల బొకేతో స్వాగతం పలికిన ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు



సత్తుపల్లి నవంబర్18(ప్రజా జ్యోతి) సత్తుపల్లి జేవీఆర్ ఓపెన్‌కాస్ట్ కు కిష్టారం ఓపెన్‌కాస్ట్ నుంచి బదిలీపై నూతనంగా విచ్చేసిన ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మకు ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు బుధవారం ఘన స్వాగతం పలికారు.జేవీఆర్ ఓసీ పిట్ సెక్రటరీ సీతారామరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మను శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేశారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ సునీల్ వర్మ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. జేవీఆర్ ఓసీలో కార్మికుల సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, బొగ్గు ఉత్పత్తి మరియు ఉత్పాదకతను మరింత మెరుగుపరిచే దిశగా కృషి చేయాలని కోరారు. అనంతరం ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మ మాట్లాడుతూ కార్మికులందరూ రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా బొగ్గు నాణ్యత విషయంలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో, కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కార్మికులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.తనకు ఘన స్వాగతం పలికి సన్మానించిన ఐఎన్టీయూసీ నాయకులకు, కార్మిక ప్రతినిధులకు ఈ సందర్భంగా సునీల్ వర్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ పొట్టి కిరణ్, బ్రాంచ్ ట్రెజరర్ సుదర్శన్, అసిస్టెంట్ సెక్రటరీలు శ్రీధర్, రాంప్రసాద్, కనకయ్య,నాగేశ్వరరావు,ఇక్బాల్, శ్రీధర్,రాజేందర్, శ్రీకాంత్,సతీష్,చాంద్, కిషన్ రావు,చంద్రశేఖర్,అజాజ్, నాగార్జున,షరీఫ్,గౌస్, రాంబాబు, బుల్లెట్ సురేష్,రాము, తిరుమల్ రావు,కొంకటి కుమార్, చెరుకు రాజు,ఆవుల శ్రీను, రాజయ్య, రమేష్ భూక్య, కొమరయ్య, కృష్ణ, యోసేబ్ తదితరులు పాల్గొన్నారు.

12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అర్హులైన పేదల కల నెరవేర్చాం 4.5 లక్షల నూతన చేయూత పెన్షన్లు మంజూరు చేశాం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1, 59, 60 డివిజన్లలో 193 మందికి నూతన చేయూత పెన్షన్లు మంజూరు
- కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు
- భూ రీ సర్వే అనంతరం మూడు డివిజన్లలో పేదలకు ఇంటి స్థలాల పట్టాలు
- ఖమ్మం దానవాయిగూడెం కార్తికేయ ఫంక్షన్ హాల్‌లో నూతన పెన్షన్ లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి 12 ఏళ్లుగా కొత్త పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్న అర్హులైన పేదల కలను ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని, రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల నూతన చేయూత పెన్షన్లు మంజూరు చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.బుధవారం ఖమ్మం దానవాయిగూడెం కార్తికేయ ఫంక్షన్ హాల్‌లో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాలేరు నియోజకవర్గానికి చెందిన 1, 59, 60 డివిజన్లలో





నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ లబ్ధిదారులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా కొత్త పెన్షన్ల కోసం ఎంతో మంది పేదలు ఎదురుచూస్తున్నారని,కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వితంతువులు,దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కులవృత్తుల కి 4.5 లక్షల నూతన చేయూత పెన్షన్లు మంజూరు చేశారని తెలిపారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాలేరు నియోజకవర్గానికి చెందిన ఈ మూడు డివిజన్లలో 193 మందికి నూతన పెన్షన్లు మంజూరు చేశామని, పాతవి,కొత్తవి కలిపి ప్రతి నెలా సుమారు రూ.42 లక్షల పెన్షన్ సొమ్ము అందించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట

పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పేదలకు సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయని పరిస్థితి ఉండగా, ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేసిందన్నారు.రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మహిళా సంఘాలకు 33 నెలల్లో రూ.73 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు


పేదల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, రెండవ విడతలో 2.5 లక్షల ఇళ్లు, హైదరాబాద్ ప్రాంతంలో మరో లక్ష ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. పేదింటి మహిళలు సొంతంగా ఇళ్లు నిర్మించు కునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.40 వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు.కులం,మతం,రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, మూడవ, నాలుగవ విడతల్లోనూ ఇళ్లను అందిస్తామని స్పష్టం చేశారు.పింక్ కలర్ చొక్కా వేసుకున్న పేదలకు కూడా అర్హత ఉంటే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.అధికారం కోల్పోయిన తర్వాత ప్రతిపక్ష నాయకులు పేదల పట్ల కపట ప్రేమను ప్రదర్శిస్తున్నారని,అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. గత ప్రభుత్వాలు కేవలం తమ పార్టీకి చెందిన వారికే సంక్షేమ పథకాలు అమలు చేశాయని, ప్రజా ప్రభుత్వం ఎలాంటి రాజకీయ వివక్ష చూపకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని తెలిపారు.

మూడు డివిజన్లలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత

గతంలో ఈ మూడు డివిజన్లలో పర్యటించి నప్పుడు రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉండేదని,రహదారులపై పెద్ద పెద్ద గుంతలు ఉండేవని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య కృషితో అన్ని రోడ్లను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించామని తెలిపారు. రోడ్లపై నెయ్యి పోసి ఏరుకునే విధంగా నాణ్యమైన రహదారులను అభివృద్ధి చేశామని అన్నారు.గత పాలకులకు పేదల సంక్షేమం పట్ల సంకల్పం లేదని, ప్రజా ప్రభుత్వానికి పేదల అభివృద్ధి పట్ల దృఢ సంకల్పం ఉందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రస్తుతం ఈ ప్రాంతంలో భూముల రీ సర్వే ప్రక్రియ కొనసాగుతోందని, రీ సర్వే పూర్తయిన అనంతరం ఈ మూడు డివిజన్లలో నివసిస్తున్న పేదలకు ఇంటి స్థలాల పట్టాలు అందిస్తామని తెలిపారు. పేదలు తమ నివాసాల విషయంలో ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ నూతనంగా చేయూత పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారులందరికీ అభినందనలు తెలిపారు.చేయూత పెన్షన్ పేదలకు ఎంతో భరోసానిస్తుందని అన్నారు.ఈ మూడు డివిజన్ల పరిధిలో మొత్తం 223 దరఖాస్తులు అందగా, క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం 193 మందిని అర్హులుగా గుర్తించి నూతన పెన్షన్లు మంజూరు చేశామని తెలిపారు. నూతనంగా పెన్షన్లు పొందిన లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కృషితో తమకు నూతన పెన్షన్లు మంజూరు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం ఇప్పటికే తమకు ఎంతో మేలు చేసిందని తెలిపారు. ఇప్పుడు చాలా కాలంగా ఎదురుచూస్తున్న పెన్షన్లు కూడా మంజూరు కావడంతో తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించిందని,ముఖ్యమంత్రి,మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రజా ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి నూతన పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పెన్షన్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతేనా?

- విద్యుత్ వైరుకు ప్లాస్టర్ ఊడితే బాధ్యులెవరు?
- బ్లాక్ డైమండ్ స్టేడియం బయట ప్రమాదకరంగా విద్యుత్ వైరు!
- విద్యుత్ సరఫరా అవుతున్న పట్టించుకోని అధికారులు?
- లైటింగ్ తొలగించారు.. వైరు తొలగించడం మరిచారా!
- ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?
- విద్యుత్ వైరు తొలగించాలని డిమాండ్









ఇల్లందు, నవంబర్ 18 (ప్రజా జ్యోతి) ప్రజల భద్రతకు సంబంధించిన అంశాల్లో అధికారుల నిర్లక్ష్యం ఏమాత్రం తగదు. చిన్నపాటి అజాగ్రత్త సైతం పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉంటుంది. అయినప్పటికీ ఇల్లందులోని బ్లాక్ డైమండ్ స్టేడియం వెలుపల ప్రమాదకరంగా విద్యుత్ వైరు ఉండటం స్థానికంగా ఆందోళన కలిగిస్తుంది. సంబంధిత అధికారులు ఈ సమస్యను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా జెకె కాలనీలోని ఈ బ్లాక్ డైమండ్ స్టేడియంకు వాకింగ్ చేసేందుకు ఉదయం, సాయంత్రం సమయాల్లో నిత్యం వందల సంఖ్యలో పెద్దలు, చిన్నారులు వస్తుంటారు. బ్లాక్ డైమండ్ స్టేడియం బయట ప్రధాన ద్వారం ప్రక్కనే ఈ విద్యుత్ సరఫరా అయ్యే వైరు ఉండడం వల్ల పెద్దలు దానిని గమనించి అటు వైపు వెళ్లకుండా జాగ్రత్తగా ఉంటారు. ఒకవేళ విద్యుత్ వైరుకు వేసిన ప్లాస్టర్ ఉడిపోతే అదే చిన్నారులకు అది ఏమిటో తెలియకపోవడం వల్ల దానిని పట్టుకుంటే ఏమైనా ప్రమాదం జరిగేతే ఎవరు బాధ్యత వహిస్తారోనన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

లైటింగ్ తొలగించారు.. వైరును అలాగే వదిలేశారు!

గతంలో బ్లాక్ డైమండ్ స్టేడియం బోర్డు కోసం లైటింగ్ ఏర్పాటు చేసేందుకు విద్యుత్ వైరు అమర్చినట్లు తెలుస్తుంది. అయితే కాలక్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన లైటింగ్‌ను తొలగించినప్పటికీ, అందుకు సంబంధించిన విద్యుత్ వైరు మాత్రం తొలగించకుండా అలాగే వదిలేసినట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం ఆ వైరు ప్రమాదకరంగా ఉండటమే కాకుండా విద్యుత్ సరఫరా కూడా అవుతున్నట్లు తెలుస్తుంది.

ప్రమాదం జరిగితే బాధ్యులెవరు?

ఇల్లందు ఏరియాలోని జెకె కాలనీలో గల బ్లాక్ డైమండ్ స్టేడియం పరిసరాల్లో ప్రజలు, క్రీడాకారులు, యువత రాకపోకలు సాగిస్తుంటారు. ఇలాంటి రద్దీ ప్రాంతంలో విద్యుత్ సరఫరా అవుతున్న వైరు ప్రమాదకరంగా ఉండటం ఆందోళన కలిగించే విషయం. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా విద్యుత్ షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, క్రీడాకారులు అటువైపు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

అధికారుల కళ్లకు కనిపించడం లేదా?

బ్లాక్ డైమండ్ స్టేడియం బయటే ఇంత ప్రమాదకరంగా విద్యుత్ వైరు కనిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారుల దృష్టికి రాకపోవడం ఏమిటని కార్మికులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లైటింగ్ అవసరం ఉన్నప్పటికీ అసలు ఆ లైట్ ను తొలగించినప్పుడు, దానికి సంబంధించిన విద్యుత్ వైరు కూడా తొలగించాల్సిన బాధ్యత సంబంధిత సిబ్బందిపై లేదా? విద్యుత్ సరఫరా నిలిపివేయకుండా వైరు అలాగే వదిలేయడం వెనుక కారణమేమిటని నిలదీస్తున్నారు.

తక్షణమే తొలగించాలని డిమాండ్

ఇల్లందు ఏరియా జెకె కాలనీలో గల బ్లాక్ డైమండ్ స్టేడియం ప్రధాన గేటు ప్రక్కన విద్యుత్ సరఫరా అవుతున్న విద్యుత్ వైరు వల్ల ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే అప్రమత్తమై చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత కాదా అని కార్మికులు, ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత సింగరేణి అధికారులు స్పందించి బ్లాక్ డైమండ్ స్టేడియం బయట ఉన్న ప్రమాదకర విద్యుత్ వైరును పరిశీలించి, విద్యుత్ సరఫరాను సురక్షితంగా నిలిపివేసి వైరు తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని కార్మికులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగే వరకు ఎదురు చూడకుండా ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ కాలయాపన చేయకుండా త్వరితగతిన ప్రమాదకరంగా ఉండి గోడకు వ్రేలాడుతున్న విద్యుత్ వైర్ ను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆదిశగా సంబంధిత శాఖ అధికారులు చొరవ చూపాలని కార్మికులు, ప్రజలు కోరుతున్నారు.

పక్షవాతం చికిత్సలో ప్రతి నిమిషం కీలకం

సకాలంలో గుర్తిస్తే మెరుగైన ఫలితాలు
సోమాజిగూడ యశోద హాస్పిటల్ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ జొన్నలగడ్డ మోహన కృష్ణ

కరీంనగర్ టౌన్ నవంబర్ 18(ప్రజాజ్యోతి):
ఒత్తిడి, మధుమేహం, అధిక రక్తపోటు, ఊబకాయం, ధూమపానం, మద్యపానం వంటి జీవనశైలి కారకాల వల్ల అన్ని వయసుల వారిలో బ్రెయిన్ స్ట్రోక్ (పక్షవాతం), ఇతర నరాల సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని సోమాజిగూడ యశోద



హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ జొన్నలగడ్డ మోహన కృష్ణ తెలిపారు. బుధవారం నగరం లోని యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు 30 నుంచి 40 ఏళ్ల యువకుల్లోనూ పక్షవాతం కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయన్నారు. మంగళవారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ... స్ట్రోక్ లక్షణాలను త్వరగా గుర్తించి, ఆలస్యం చేయకుండా అత్యవసర వైద్యం అందించడం ద్వారా మెదడుకు కోలుకోలేని నష్టం జరగకుండా కాపాడవచ్చని చెప్పారు. ప్రజలు ఎల్లప్పుడూ 'ఫాస్ట్ ' హెచ్చరిక సంకేతాలను గుర్తుంచుకోవాలని సూచించారు. ముఖం ఒక వైపుకు వాలిపోవడం (ఎఫ్ –ఫేస్ డ్రూపింగ్), చేతుల్లో బలం తగ్గడం (ఏ –ఆర్మ్ వీక్‌నెస్), మాట్లాడటంలో ఇబ్బంది కలగడం (ఎస్ –స్పీచ్ డిఫికల్టీ) వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే అత్యవసర వైద్య సహాయం (టీ –టైమ్ టు సీక్ ఎమర్జెన్సీ మెడికల్ అటెన్షన్) తీసుకోవాలన్నారు. అలాగే మైగ్రేన్, మూర్ఛ (ఎపిలెప్సీ), పార్కిన్సన్స్, డిమెన్షియా వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో చికిత్స పొందాలని కోరారు. సోమాజిగూడ యశోద హాస్పిటల్స్‌లో 3 టెస్లా ఎంఆర్ఐ , సీటీ స్కాన్లు, ఈఈజీ , ఈఎంజీ , న్యూరో ఐసీయూ వంటి అధునాతన సదుపాయాలతో కూడిన ప్రత్యేక స్ట్రోక్ కేర్ సేవలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.ఈ సమావేశంలో సీనియర్ మేనేజర్ సుధీర్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ పొన్నాల రాజు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక భద్రతా పథకాలపై అవగాహన పెంచుకోవాలి

కోదాడ టౌన్ ,నవంబర్ 18 (ప్రజా జ్యోతి):
కోదాడ: ఎఫ్ఐ శాచురేషన్ క్యాంపెయిన్‌లో భాగంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా



ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో బ్యాంకింగ్ సేవలు, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్‌డీఎం మల్లెల వెంకట నాగప్రసాద్, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ రంజిత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ మధు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థిక భద్రతకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పి ఎం జె జె బి వై), ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పి ఎం జె జె బి వై), అటల్ పెన్షన్ యోజన (ఏ పి వై) పథకాల ప్రయోజనాలను వివరించి, అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాజేష్, అటెండర్ వినోద్, సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు సతీష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మేక్ ఇన్ ఇండియా విఫలమైంది

మొదటిపేజీ తరువాయి..

ప్రశ్నించారు. అమెరికాలో పర్యటిస్తున్న ఆయన న్యూయార్క్‌లోని ప్రతిష్టాత్మక కొలంబియా యూనివర్సిటీలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. చిన్న, మధ్యతరహా వ్యాపారాలు, వ్యవసాయ రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటివి. కానీ, దురదృష్టవశాత్తూ ఆ వెన్నెముక ఇప్పుడు విరిగిపోయింది. గౌతమ్ అదానీ, ముకేశ్ అంబానీలతో సహా కేవలం కొన్ని పెద్ద వ్యాపార సమూహాలు మాత్రమే విస్తరిస్తున్నాయి. కానీ, చిన్న వ్యాపారాలు మాత్రం ఇబ్బందులు పడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎంతో శ్రమతో నిర్మించిన ఆర్థిక వ్యవస్థ బలహీనపడింది. బలమైన ఉత్పాదక రంగం లేకుండా దేశం అభివృద్ధి చెందడం కష్టం. దాన్ని పునర్నిర్మించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గడిచిన రోజుల్లో దిల్లీతో సహా దేశంలోని కొన్ని ప్రాంతాల్లో చెలరేగిన విద్యార్థి నిరసనల గురించి రాహుల్ గాంధీ ప్రస్తావించారు. ఆ నిరసనలు ఆకస్మికమైనవి కావని, దాదాపు దశాబ్ద కాలంగా రాజకీయ, ఆర్థిక అధికార కేంద్రీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రతిఘటనల్లో భాగమని వ్యాఖ్యానించారు. సమాజంలో జరుగుతోన్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి భారత యువత ఏకమయ్యారని, విద్యార్థి ఉద్యమాన్ని లేవనెత్తారని చెప్పారు. అలాగే, ఎన్నికల అవకతవకలు భారతదేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియను దెబ్బతీశాయని రాహుల్ ఆరోపించారు. దానిని పునరుద్ధరించడానికి అవసరమైన చర్యల్లో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించడం కూడా ఒకటని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సంఘం సాయంతోనే అధికార బీజేపీ దేశంలో ఓటుచోరీకి పాల్పడుతోందని రాహుల్ ఆరోపించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కారణంగా 2024లో ఓటు వేసిన సుమారు 14 కోట్ల మంది ప్రజలను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని ధ్వజమెత్తారు. అయితే, ఎన్నికల వ్యవస్థను పునరుద్ధరించడమే తమ లక్ష్యమని, ఆ లక్ష్యం దిశగా తమ పార్టీ పనిచేస్తోందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఎన్నికల అవకతవకలకు సంబంధించిన సాక్ష్యాలను ఇప్పటికే సేకరించామని తెలిపారు. అంతేకాదు, గతంలో బయటకు వచ్చి మాట్లాడటానికి భయపడిన చాలామంది ఇప్పుడు ముందుకు వచ్చి కాంగ్రెస్‌తో సమాచారాన్ని పంచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, సరైన ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో దేశ యువత తమ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. నిరుద్యోగం, పరిమితమైన ఉద్యోగ అవకాశాలు, విద్యా వ్యవస్థలో లోపాలు, నేటి కాలంలో తీవ్రమైన సవాళ్లుగా మారాయని ఆరోపించారు. అంతే కాకుండా కెరీర్ అవకాశాల విషయంలో యువతకు, వారి తల్లిదండ్రులకు మధ్య అగాధాలు పెరుగుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో మునుపటి తరం ఇచ్చే సలహాలను, వారి అనుభవాలను నేటి యువత ప్రశ్నిస్తోందని అన్నారు. ఉద్యోగాలు లేని తల్లిదండ్రుల మాదిరిగా తామూ ఉండటానికి కొందరు ఇష్టపడటం లేదని పేర్కొన్నారు. మరోవైపు, ఆదివాసీలు, దళితులు, రైతులు చేస్తున్న నిరసనలను ఆయన ఉదహరిస్తూ, సంపద, అధికారం కేంద్రీకరణ వల్ల సమాజంలోని వివిధ వర్గాలు ప్రభావితమయ్యాయని రాహుల్ ఆరోపించారు. గిరిజనుల భూములను వారిని సంప్రదించకుండానే లాగేసుకోవడం, మైనారిటీలు, దళితులు, రైతులపై దాడులు జరగడం గురించి ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు.



గరం ... గరం గా మునిసిపల్ కౌన్సిల్ సమావేశం.?

పాలకవర్గం పాలనపై కౌన్సిలర్ల మండిపాటు
పాత లీజుల రెన్యువల్‌పై అభ్యంతరాలు..
బోర్ల తవ్వకాల్లో అవినీతి ఆరోపణలు...
పాత కాంట్రాక్టర్ల గుత్తాధిపత్యానికి చరమగీతం పాడాలని డిమాండ్...
మున్సిపల్ సమావేశానికి విలేకరులను ఎందుకు అనుమతించడం లేదని నిలదీత!

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:
సదాశివపేట మున్సిపల్ సర్వసభ్య సమావేశం కౌన్సిలర్ల నిలదీతలు మున్సిపాలిటీలోని పలు విభాగాల్లో జరిగినఅవినీతి అక్రమాలపై గరం గరం గా కొనసాగింది... మున్సిపాలిటీలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న వ్యవహారాలపై కౌన్సిలర్లు గళమెత్తారు. ప్రజాధనం వినియోగం, మున్సిపల్ దుకాణాల లీజులు, బోర్ల తవ్వకాలు, అభివృద్ధి పనుల నాణ్యత, కాంట్రాక్టర్ల గుత్తాధిపత్యం వంటి అంశాలపై అధికారులను నిలదీశారు. ప్రజాపాలనలో పారదర్శకతకు పెద్దపీట వేయాల్సిన సమయంలో సమావేశాలకు విలేకరులను ఎందుకు అనుమతించడం లేదంటూ ప్రశ్నలు సంధించడం మున్సిపల్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

40 ఏళ్ల నాటి లీజులకే మళ్లీ అవకాశం?

సుమారు నాలుగు దశాబ్దాల క్రితం లీజు పద్ధతిలో కేటాయించిన మున్సిపల్ దుకాణాలను మళ్లీ పాత లీజుదారులకే



రెన్యువల్ చేయడంపై కౌన్సిలర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇన్నేళ్లుగా ఒకే వ్యక్తుల చేతుల్లో దుకాణాలు కొనసాగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నిబంధనల ప్రకారం బహిరంగ వేలం నిర్వహించి కొత్తవారికి కూడా అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయం పెరగాలంటే పారదర్శక విధానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

బోర్ల తవ్వకాల్లో భారీ అవినీతి ఆరోపణలు!

కొన్ని నెలల క్రితం పట్టణ పరిధిలో చేపట్టిన బోర్ల తవ్వకాల వ్యవహారం కూడా సమావేశంలో చర్చకు వచ్చింది. బోర్ల తవ్వకాల పేరుతో భారీ స్థాయిలో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. పనులకు కేటాయించిన నిధులు ఎంత? వాస్తవంగా ఎన్ని బోర్లు వేశారు? ఒక్కో బోరుకు ఎంత ఖర్చు చేశారు? నాణ్యతా ప్రమాణాలు పాటించారా? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.

పాత కాంట్రాక్టర్ల గుత్తాధిపత్యానికి స్వస్తి పలకాలి!

మున్సిపాలిటీలో దశాబ్దాల తరబడి కొంతమంది పాత కాంట్రాక్టర్లే టెండర్లలో పాల్గొని పనులు దక్కించుకుంటున్నారన్న అంశంపై కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు దక్కించుకోవడమే తప్ప వాటిని నాణ్యతతో పూర్తి చేయడం లేదని విమర్శించారు. ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. పాత కాంట్రాక్టర్లకే పదేపదే అవకాశాలు ఇవ్వకుండా నిబంధనల ప్రకారం కొత్త కాంట్రాక్టర్లకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. పనుల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.

ప్రజా ప్రభుత్వంలో విలేకరులకు ఎందుకు ప్రవేశం లేదు?

మున్సిపల్ సమావేశాలకు విలేకరులను ఎందుకు అనుమతించడం లేదన్న ప్రశ్న కౌన్సిలర్ల నుంచి తీవ్రంగా వినిపించింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజలకు సమాచారం అందించే మీడియాకు సమావేశాల్లో చోటు కల్పించకపోవడం ఏ మేరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు చర్చించే అంశాలు, తీసుకునే నిర్ణయాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం లేదా? సమావేశాల వివరాలు ప్రజలకు చేరితే తప్పేంటని నిలదీశారు. మున్సిపల్ పాలనలో పారదర్శకత ఉండాలంటే మీడియాకు తగిన అవకాశం కల్పించాలని కోరారు.

పారదర్శక పాలన ఎక్కడ? బాధ్యత ఎవరిది?


ఒకవైపు పాత లీజుల రెన్యువల్, మరోవైపు బోర్ల తవ్వకాలపై అవినీతి ఆరోపణలు, ఇంకోవైపు పాత కాంట్రాక్టర్ల గుత్తాధిపత్యం.. ఇలా అనేక అంశాలు మున్సిపల్ పాలనపై ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి. ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్న మున్సిపాలిటీ ప్రజాధనాన్ని ఖర్చు చేసే ప్రతి విషయంలో జవాబుదారీతనం పాటించాల్సిన అవసరం ఉంది. కౌన్సిలర్లు లేవనెత్తిన ప్రశ్నలకు అధికారులు స్పష్టమైన సమాధానాలు ఇవ్వడంతో పాటు ఆరోపణలపై విచారణ జరిపించాలి.
ప్రజా ప్రభుత్వమని చెప్పుకోవడమే కాకుండా పాలనలో పారదర్శకతను ఆచరణలో చూపించాలని సమావేశంలో ప్రతిపక్ష కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.

ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించడమే లక్ష్యం

నవంబర్ 19న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

రెండు వారాల పాటు ప్రత్యేక దరఖాస్తుల శిబిరాలు– జిల్లా కలెక్టర్లకు సీఎస్ సంజయ్ జాజు ఆదేశాలు

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 18, (ప్రజాజ్యోతి):
రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నవంబర్ 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. బుధవారం పథకం ప్రారంభోత్సవ ఏర్పాట్లు, దరఖాస్తుల స్వీకరణ, ప్రజల్లో అవగాహన కల్పించే అంశాలపై జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఐడీఓసీ నుంచి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ సమయంలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లోని వార్డుల్లోనూ పథకాన్ని ప్రారంభించాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించాలని, అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. పథకం ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అందేలా రాబోయే రెండు వారాల పాటు గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి



దరఖాస్తు ఫారం సేకరించడంతో పాటు బీమా పొందే వ్యక్తి, నామినీ వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని స్పష్టం చేశారు. అర్హులైన కుటుంబాలేవీ నమోదు ప్రక్రియలో మిగిలిపోకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. పథకం లక్ష్యం, ప్రయోజనాలు, దరఖాస్తు విధానంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాతో పాటు గ్రామాల్లో మైక్ ప్రచారం, పోస్టర్లు, కరపత్రాలు, ప్రజా సమావేశాల ద్వారా ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యేక శిబిరాల తేదీలు, ప్రదేశాలను ముందుగానే ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రారంభోత్సవ ఏర్పాట్లు, దరఖాస్తుల స్వీకరణ, ప్రచార కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు.

ఇరాన్ ఖేష్మ్ దీవిపై అమెరికా దాడులు..

మొదటిపేజీ తరువాయి..

అమెరికా జరిపిన దాడి వల్ల నివాస, వాణిజ్య, లేదా మౌలిక సదుపాయాల ప్రాంతాలకు ఎలాంటి నష్టం జరగలేదు" అని హోర్మోజ్‌గాన్ దక్షిణ ప్రావిన్స్ డిప్యూటీ ప్రావిన్షియల్ గవర్నర్ అహ్మద్ నఫీసీని ఉటంకిస్తూ అధికారిక ఐఆర్‌జాజ్యోతి వార్తా సంస్థ పేర్కొంది. "ఖేష్మ్ ద్వీపంలో పరిస్థితి అదుపులో ఉంది.. అన్ని సహాయక, సేవా, కార్యనిర్వాహక సంస్థలు పూర్తి అప్రమత్తతతో ఉన్నాయి" అని నఫీసీ తెలిపారు. ఐఆర్‌జాజ్యోతి వార్తా సంస్థ ప్రకారం.. మంగళవారం సాయంత్రం ఖేష్మ్‌లో కనీసం ఐదు లేదా ఆరు పేలుళ్లు వినిపించాయి. దీనికి ముందు బ్రెహైన్‌లోని ఒక అమెరికా రాడార్ వ్యవస్థపై డ్రోన్‌లతో దాడి చేసినట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ వెల్లడించారు. "బ్రెహైన్‌లోని షేక్ ఇసా ఎయిర్ బేస్‌లో అమెరికా దళాలు నిర్వహిస్తున్న రాడార్ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని, రివల్యూషనరీ గార్డ్స్‌కు చెందిన వార్ డ్రోన్లు ఈ ఉదయం ఒక కచ్చితమైన ఆపరేషన్ నిర్వహించాయి" అని ఉన్నత శ్రేణి గార్డ్స్ నడుపుతున్న 'సెపా' వార్తా వెబ్‌సైట్ పేర్కొంది. 'అమెరికా సైనిక డ్రోన్లు ఇరాన్ గగనతలాన్ని పదేపదే ఉల్లంఘించడానికి' ప్రతిస్పందనగా ఈ దాడి జరిగిందని కూడా అది పేర్కొంది. గత కొన్ని వారాలుగా ఇరాన్, అమెరికాల మధ్య పరస్పర దాడులు నెమ్మదిగా మొదలవుతున్నాయి. నవంబర్ 2న హర్మూజ్ జలసంధిలోని కీలకమైన ద్వీపంపై అమెరికా దాడి చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా–ఇరాన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి తాము నిర్దేశించిన మార్గాల్లో మాత్రమే నౌకలు ప్రయాణించాలని స్పష్టం చేసిన ఇరాన్.. హర్మూజ్ జలసంధి గుండా రాకపోకలను నియంత్రించేందుకు ప్రయత్నిస్తోంది. తమ ఆదేశాలను పాటించని నౌకలపై దాడులు చేస్తోంది. పనామా జెండాతో ప్రయాణిస్తున్న ఎంటీ తారా గ్యాస్ అనే ఎల్‌పీజీ ట్యాంకర్‌పై నవంబర్ 16న హర్మూజ్ జలసంధిలో దాడి జరిగినట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆ సమయంలో నౌకలో మొత్తం 24 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు. దాడి జరిగిన వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. 21 మందిని బయటకు తీసుకొచ్చి ఒమన్‌లోని ఖసబ్ ప్రాంతానికి తరలించారు. గాయపడ్డ ఇద్దరిని ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ఒక భారతీయుడి ఆచూకీ లభించలేదు. అతడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

చైనాలో ట్రంప్‌కు ఘన స్వాగతం

మొదటిపేజీ తరువాయి..

వ్లాదిమిర్ పుతిన్ మధ్య చారిత్రాత్మక త్రైపాక్షిక సమావేశం జరగనుంది. ప్రపంచంలోని మూడు అత్యంత శక్తిమంతమైన దేశాల అధినేతలు ఒకే వేదికపై త్రైపాక్షిక చర్చలు జరపడం చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం.



గురువారం జరగనున్న ఈ త్రైపాక్షిక సదస్సు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ షెన్‌జెన్‌లో ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చీలికలు, సైనిక–రాజకీయ ప్రమాదాలు పెరుగుతున్న ప్రస్తుత సంక్షోభ సమయంలో విభజన కంటే ఐక్యత, ఆధిపత్యం కంటే సమానత్వం, హెచ్చరికల కంటే చర్చలే అత్యవసరమని పుతిన్ స్పష్టం చేశారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967